క్రీడల్లో బీరం విద్యార్థుల గెలుపు

విశాలాంధ్ర - చెన్నూరు : కడప నగరం స్పోర్ట్స్ అకాడమీలో డీ.ఎ.స్సీ ఆధ్వర్యం లో నిర్వహించిన జిల్లా స్థాయి సీనియర్ బాలుర విభాగంలో బీరం శ్రీధర్ రెడ్డి విద్యా సంస్థల్లో పదవ తరగతి చదువుతున్న కె.ఉదయ్, జి హర్షిత్ మరియు జూనియర్ వాలీబాల్ బాలుర విభాగంలో పదవ తరగతి చదువుతున్న వై.సుశాంత్, సి జానకిరామ్ విద్యార్థులు గెలిచి రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక కావడం జరిగింది. షూట్ బాల్ జూనియర్స్ బాలుర విభాగంలో బీరం శ్రీధర్ రెడ్డి కళాశాలలో మొదటి సంవత్సరం చదువు తున్నటు వంటి టి.గురు పవన్,ఎన్. సుబ్బా రెడ్డి, సి. సుశాంత్‌లు జిల్లాస్థాయిలో గెలిచి రాష్ట్రస్థాయి షూట్ బాల్ పోటీలకు ఎంపిక కావడం జరిగింది.ఈ సందర్భంగా కరస్పాం డెంట్ శ్రీ బీరం సుబ్బారెడ్డి, చైర్ పర్సన్ శ్రీమతి సరస్వతమ్మ,మరియు డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్ మాట్లాడుతూ బీరం విద్యాసంస్థల విద్యార్థులు వాలీబాల్ మరియు షూట్ బాల్ పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం హర్షణీయంగా ఉందని వారు పేర్కొన్నా రు. మరియు షూట్ బాల్ ఆట ఆడాలంటే చాలా ఏకాగ్రత, సమయ స్ఫూర్తి, మానసిక ప్రశాం తత ఉండాలని వారు తెలియజేశారు. గెలుపు సాధించినటువంటి విద్యార్థులను సంతోష సత్కారాలతో అభినందిం చారు.మరియు విద్యార్థులకు శిక్షణ ఇచ్చినటువంటి వ్యాయామ ఉపా ధ్యాయులను అభినందించారు. ఈ సంతోష కార్యక్రమంలో బీరం పాఠ శాల ప్రిన్సిపల్ శ్వేతా, కళాశాల ప్రిన్సిపల్ హేమ్‌చందర్ పాల్గొన్నారు.

దళితులపై దాడులను వెంటనే ఆపాలి: టీడీపీ

విశాలాంధ్ర- వేంపల్లె: రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన దళితులపై జరుగు తున్న దాడులను వెంటనే ఆపాలని టీడీపీ కడప పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు మేదర రవికుమార్ డిమాండ్ చేశారు వేంపల్లెలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయా లో ఇప్పటి వరకు గిరిజన దళితులపై భారీగా దాడులు కొనసాగుతూనే ఉన్నాయన్నారు. వైకాపా ప్రభుత్వం 2019 అధికారం లోకి వచ్చినప్పటి నుంచి నాలుగు సంవత్సరాల కాలంలోనే గిరిజను లపై దళితులపై భారీ ఎత్తున దాడులు జరుగుతున్నట్టు కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో వెల్లడించిం దన్నారు. నాలుగు సంవత్సరాల కాలంలో గిరిజనులపైన దళితులపైన అట్రాసిటీ కేసు నమోదు అయినట్లు వివరించారు. రాష్ట్రంలో గిరిజనులు దళితులు ఓట్లు వేసి గెలిపించుకు న్నందుకు ఈ ప్రభుత్వం లో అన్యాయమే తప్ప న్యాయం ఎక్కడ జరగడం లేదని వెల్లడించారు. సీఎం జగన్మోహన్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే గిరిజనులపైన దళితులపైన దాడులు జరగకుండా అరికట్టాలని గిరిజనసంక్షేమ పథకాలను దళిత సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేయాలని ఇలాగే దాడులను కొన సాగితే రానున్న రోజుల్లో గిరిజనుల దళితులు కలిసి 2024లో ఎన్నిక ల్లో ఈ ప్రభుత్వానికి గట్టిగా బుద్ధి చెప్తామని హెచ్చరించారు. సమా వేశంలో రాజునాయక్, మహేష్ మురళి హరి శివకుమార్ పాల్గొన్నారు.

జగన్ పాలనలో ప్రతి గ్రామానికి ఆలయాలు

విశాలాంధ్ర- పులివెందుల: ముఖ్య మంత్రి జగన్ పాలన లో ప్రతి గ్రామానికి ఆలయా లు నిర్మిం చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ అన్నారు. మున్సిపల్ పరిధిలోని 15వ వార్డులో యర్రగుడి రజక కాలనీలో నూతనంగా నిర్మించనున్న గంగమ్మగుడి నిర్మాణానికి సోమవా రం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఆధ్యాత్మిక భావాలు పెంపొం దించు కునేందుకు ప్రతి గ్రామంలో దేవాలయాలను నిర్మించుకునేం దుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దేవుడి ఆశీస్సులు ఉంటే సమాజం కూడా చల్లగా ఉంటుందన్నారు. దైవ సంకల్పంతో ఎంతటి విజయాన్నైనా సాధించవచ్చన్నారు. ప్రజలందరూ సుభిక్షంగా ఉండాల న్నదే సీఎం జగన్ ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రమణారెడ్డి, మున్సిపల్ కో ఆప్షన్ మెంబరు దాసరి చంద్ర మౌళి, వైసీపీ నాయకులు డానియల్‌బాబు, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఠాగూర్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : భారత దేశానికి జాతీయ గీతాన్ని అందించిన గొప్ప మానవ తావాది రవీంద్ర నాథ్ ఠాగూర్ అని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య బి.ఆంజనేయ ప్రసాద్ అన్నారు. డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ లో రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైస్ ఛాన్సలర్ ఆచార్య బి. ఆంజనేయ ప్రసాద్ రవీంద్రనాథ్ ఠాగూర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.వైస్ ఛాన్సలర్ ఆచార్య బి. ఆంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ విశిష్ట రచనా శైలితో నోబెల్ బహుమతిని సొంతం చేసుకుని ఠాగూర్ భారతీయ సాహిత్య ప్రతిభను ప్రపంచానికి చాటారన్నారు.నేటి తరం విద్యార్థులు ఇటువంటి వారి రచన లను సమగ్రంగా చదవడం, అధ్యయనం చేయడం ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్ట్రార్ రాజేష్ కుమార్ రెడ్డి,జాతీయ సేవా పథక ప్రోగ్రామ్ ఆఫీసర్లు రమాదేవి, డాక్టర్ ఉషా మాధురీ, కోఆర్డినేటర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

దోమలు, కుక్కలు, పందుల నుండి రక్షణ కల్పించండి : సీపీఐ



విశాలాంధ్ర- పోరుమామిళ్ల : అయ్యా...సారూ... దోమలు, కుక్కలు, పం దుల స్వైర విహా రంతో ప్రాణాలు పోతున్నాయని, వాటి నుండి రక్షణ కల్పించి ప్రజల ప్రాణాలు కాపాడా లని సీపీఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, సీపీఐ మండల కార్యదర్శి రవికుమార్‌లు విజ్ఞప్తి చేశారు. కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలో వారు మీడియా సమావేశంలో మాట్లాడుతూ పోరుమామిళ్ల పట్టణంలో దోమల దండు విజృంబిస్తుం దన్నారు. రాత్రిళ్ళు స్వైరవిహారం చేస్తూ మనుష్యులకు ప్రాణాంతక వ్యాధులు కలిగిస్తూ ప్రాణాలు తీస్తున్నా యన్నారు. వీటికి తోడు వీధి కుక్కలు కరుస్తూ భయాందోళనకు గురిచేస్తు న్నాయన్నారు. పందులు పిల్లలను కరవడం,ఎంత విలువైన వస్తువైనా ఎత్తుకెళ్తున్నాయ న్నారు. ఇన్ని జరుగుతున్న అధికారులు మాకెందుకులే అన్న రీతిలో చూసి చూడ నట్లు వ్యవహరించడం చాలా బాధాకరమ న్నారు. ఇప్పటికైనా అధికా రులు స్పందించి ప్రాణాంతక మైన దోమలు, పందులు, కుక్కల నుండి ప్రజలను రక్షించాలని కొరారు.పోరుమామిళ్ల మండలం లోని 17 పంచాయతీల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించి, ఫాగింగ్ చేసి,మురికి కాలువలు శుభ్రం చేయాలన్నారు. బెస్తవీధి, కూరగాయల మార్కెట్, క్లబ్ సెంటరు, గిరి నగర్, మహబూబ్ నగర్ ఇలా అనేక ప్రాంతాల్లో ఈ సమస్యలు తాండవిస్తున్నాయన్నారు. ఈ సమస్యల పైన స్పందిం చకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు కేశవ, పీరయ్య, ప్రసాద్ పాల్గొన్నారు.

ఆశాలను మెడికల్ ఉద్యోగులుగా గుర్తించి పర్మినెంట్ చేయాలి

కలెక్టరేట్ వద్ద ధర్నాలో ఏఐటీయుసి జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్

విశాలాంధ్ర-కడప రూరల్ : ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ప్రభుత్వ పతనం తప్పదని ఆశాల న్యాయమైన సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం అలసత్వం పనికిరాదని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సోమవారం నాడు ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపుమేరకు కడప జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆశా కార్యకర్తల మహా ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ కే కల్పన అధ్యక్షతన జరిగిన ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు వేణుగోపాల్ మాట్లాడుతూ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా గ్రామీణ పట్టణ ప్రాంతంలోని పేద గర్భిణీలు బాలింతలు శిశువులకు ఆరోగ్య సేవలు అందించడంలో ఆశా వర్కర్లు ఎనలేని కృషి చేస్తున్నారన్నారు అధికారులకు అవసర మైన సమాచారాన్ని ఇవ్వడం అత్యవసర సమయాలలో ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆరోగ్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు ఇంతటి సేవలందిస్తున్న వారి పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తు న్నాయని ఆవేదన చెందారు ఆశా వర్కర్లకు సంబంధంలేని పనులు చేయిస్తున్నాడు నాసిరకం ఫోన్లు ఇచ్చి ఆన్లైన్ వర్క్ చేయాల్సిం దేనని అధికారులు బెదిరించడం సరైనది కాదని అన్నారు ప్రభుత్వమే రికార్డులు ఇవ్వాల్సి ఉండగా ఆశా వర్కర్ల తోనే కొనిపిస్తున్నారని విమర్శించారు. ఆశా వర్కర్లకు ఇచ్చే పదివేల గౌరవ వేతనం రెండుసార్లుగా ఇస్తున్నారని ప్రభుత్వ ఉద్యోగులు అనే పేరుతో సంక్షేమ పథకాలకు కోత పెట్టారని 60 సంవత్సరాలు నిండిన ఆశా వర్కర్లను ఎలాంటి రిటైర్మెంట్ బెనిఫిట్ లేకుండా ఒట్టి చేతులతో ఇంటికి పంపించడం దుర్మార్గమని అన్నారు. ఈ క్రింది డిమాండ్లను తక్షణం పరిష్కరించాలని లేకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కేసీ బాదుల్లా, జిల్లా కార్యదర్శి మద్దిలేటి, జిల్లా నాయకులు చంద్రశేఖర్, చంద్రమోహన్ రాజు, నాగేశ్, యూనియన్ జిల్లా నాయకులు అమ్ములు, సునంద, రమణమ్మ, శాంతమ్మ, లక్ష్మీనరసమ్మ,కరుణామణి కళావతి శోభారాణి మంగళవాని వరలక్ష్మి, అనిత, పార్వతి, జ్యోతి, విజయ, రూతు, బాలగంగమ్మ అనసూయ తదితరులు పాల్గొన్నారు.

వైద్య విద్యను అమ్ముకుంటే సహించేది లేదు

అక్రమ అరెస్టులు దారుణం: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-కడప రూరల్ : సోమ వారం అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వ ర్యంలో విజయ వాడలోని వైఎస్ఆర్ హెల్త్ యూనివర్సిటీ ముట్టడి, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 107,108, జీవోలతో ప్రభుత్వ వైద్య విద్యకు ఉరితాలు బిగిస్తూ, ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాలలో ఉన్న సీట్లలో ఏ, బి, సి అని పెట్టి 50% సీట్లు బి కేటగిరీ 12 లక్షలు, సి కేటగిరీ, 20 లక్షల రూపాయలు దగాకొరు వసూలు చేస్తున్నదని, వెంటనే జీవో నెంబర్ 107 108 రద్దు చేయకపోతే రాష్ట్రవ్యాపిత ఆందోళనలకు సిద్ధమ వుతామని, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ వైద్యశాఖ మంత్రి విడుదల రజిని ప్రెస్ మీట్ ల మీద స్క్రిప్టులు చదవడం మానుకొని విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని, రాష్ట్రంలో కొత్తగా ఐదు మెడికల్ కళాశాలలు విజయనగరం, రాజమహేంద్రవరం, నంద్యాల,ఏలూరు, మచిలీపట్నంలో ఏర్పాటు చేయనున్న మెడికల్ కళాశాలలు ఆర్భాటాలు పలికిన జగన్ సర్కార్ సొంత భవనాలు నిర్మించావా, వలసిన ఎక్విప్మెంట్ తెప్పించావా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నగదును కూడా విద్యారంగానికి కేటాయించ కుండా దుర్మార్గంగా జగన్ సర్కార్ వాడుకుంటున్నది పైపెచ్చు విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర జేబుదొంగ ప్రభుత్వంగా మారి వైద్య విద్యను లక్షలాది రూపాయలతో వ్యాపారం చేస్తూ పేద విద్యార్థులను దూరం చేస్తున్నది, రాష్ట్రంలో అభివృద్ధి చేసేది లేక కేవలం పేర్లు మార్పిడి చేస్తూన్నది అని వెంట నే ప్రభుత్వం జీవోలను వెనక్కి తీసుకోవాలని వైఎస్ఆర్ హెల్త్ యూనివర్సిటీ ముట్టడి చేయగా పోలీసులకు ఏఐఎస్ఎఫ్ విద్యార్థి రాష్ట్ర నాయకులకు తోపులాట జరిగి పోలీస్ పోలీసులు దురుసుగా వివరించడం తో విద్యార్థి నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ పోలీసులు ప్రజాస్వా మ్యాన్ని కాపాడాలని ప్రభుత్వానికి అండగా ఉండకూడదని ఉద్యమకారుల పైన దురుసుగా వ్యవహరిస్తే తగిన చర్యలు ఎదుర్కొంటారని అన్నారు. అనంతర పోలీస్ స్టేషన్కు తరలించి 9 మందిపై ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్ బాబు రాష్ట్ర కార్యదర్శి శివారెడ్డి, రాష్ట్ర నాయకులు జి.వలరాజు మస్తాన్, నాజర్, సాయి, రమణ నాగరాజు, రవి తదితులున్నారు.

అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర- బ్రహ్మంగారి మఠం: రాష్ట్ర ప్రభు త్వం ప్రవేశపెట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు చేరవేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల్లో భాగంగా గ్రామాలలో సంక్షేమ పథకాలు అందాలనే లక్ష్యంతోనే కార్యక్రమం చేపట్టడం జరిగిందని, అందులో భాగంగానే పలుగురోళ్లపల్లె పంచాయతీలోని ఎస్సీకాలని, బీసీకాలని, కొత్తపల్లెలో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ మార్తమ్మ, జడ్పీటీసీ రామగోవిందారెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామాలలోకి వెళ్లి ప్రజాసమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో ప్రతి ఇంటికి వాలంటీర్ల ద్వారా సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. జోకుపల్లె ఎస్సీ కాలనీలో సిమెంట్ రోడ్డు, పక్కా గృహాలు, శిధిలావస్థలో ఉన్న విద్యుత్ స్తంబాలను తొలగించాలని, త్రాగునీటి సమస్యలు కూడ ఉన్నాయని ఎమ్మెల్యే దృష్టికి గ్రామస్థులు తెలిపారు. ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా చూస్తామని ఆ శాఖ అధికారులకు తెలియజేసి సమస్యలు పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మంగారి మఠం మండల అధ్యక్షులు వీరనారాయణ రెడ్డి, సహకార బ్యాంక్ పరపతిసంఘం చైర్మెన్ నేలటూరు సుబ్బారెడ్డి, వైకాపా నాయకులు సర్పంచ్, ఉపసర్పంచ్ బసిరెడ్డి దుగ్గిరెడ్డితో పాటు ఎంపీటీసీలు, వైకాపా మండల కన్వీనర్ కూనపల్లి రాజానాయుడు, ఎంపీడీఓవ వెంగమునిరెడ్డితో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రయాణీకుల అసౌకర్యంపై ఉపేక్షించం

షాపులను తొలగించండి - చైర్మన్ హర్షవర్ధన్

విశాలాంధ్ర- యర్రగుంట్ల : స్థానిక ఆర్టీసీ బస్టాండు ప్రాం గణంలో ప్రయాణీ కులకు అసౌకర్యం కలిగేలా ఏర్పాటు చేసిన షాపులను వెంటనే తొలగించాలని మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి ఆదేశించారు. పట్టణ సీపీఐ ప్రతినిధులు ఆర్టీసీ బస్టాండులో ఏర్పాటవుతున్న వ్యాపార సముదా యాల అంశాన్ని పురపాలిక దృష్టికి తీసుకెళ్లిన నేపథ్యంలో చైర్మన్ స్పందిం చారు. సోమవారం ప్రొద్దు టూరు ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లికార్జునరెడ్డిని ఇక్కడికి పిలిపించుకొని చర్చించారు. అనంతరం చైర్మన్, కమీషనర్ పగడాల జగన్నాథ్ డిపో మేనేజర్ మల్లికార్జున రెడ్డితో కలిసి బస్టాండును సందర్శించారు. కొత్తగా ఏర్పాటవు తున్న షాపులు ప్రయాణీకులకు తీవ్ర అసౌకర్యంగా మారిన ఉదంతాన్ని వారు ప్రత్యక్షంగా గమనించారు. కొత్తగా ఏర్పాటైన షాపులను వెంటనే తొలగిం చాలని చైర్మన్ డిపో మేనేజర్‌కు సూచించారు. ఆ మేరకు డిపో మేనేజర్ కూడా సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కమీషనర్ జగన్నాథ్ మాట్లాడుతూ బస్టాండు ప్రాంగణంలోని మరుగుదొడ్లను ఆధునీకరించాలని సులభ్ కాంప్లెక్స్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని కోరారు. ప్రాంగణంలో ఎలాంటి నిర్మాణాలకైనా పురపాలిక అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని కమీషనర్ స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో ఆర్‌ఓ గంగిరెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మధుకుమార్, కోఆప్షన్ సభ్యులు దాసరి సూర్యనారాయణరెడ్డి, మల్లు కేశవరెడ్డి, సీపీఐ శ్రేణులు ఓబుల్‌రెడ్డి, రాధాకృష్ణ పాల్గొన్నారు.

తాంతియాకుమారి నేతృత్వంలో కాంగ్రెస్ బలోపేతం: తులసిరెడ్డి

విశాలాంధ్ర- వేంపల్లె: ఒక వైపు ఏపీ పీసీసీ చీఫ్ గిడుగు రుద్ర రాజు మరోవైపు ఆం ధ్ర ప్రదేశ్ రాష్ట్ర మహి ళా అధ్యక్షురా లు తాంతియా కుమారి నేతృత్వంలో కాంగ్రెస్‌పార్టీ మరింత బలోపేమవుతుదని పీసీసీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి ధీమా వ్యక్తంచేశారు. విజయవాడ ఆంధ్ర రత్న భవన్‌లో నూతనంగా నియ మింపబడిన తాంతి యాకుమారి బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొని మహిళా శక్తి గొప్ప దనాన్ని ఆయన వివరిం చారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ రాగల సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గెలుపే ధ్యేయం బరిలో దిగేందుకు తమ పార్టీ అధిష్టానం వ్యూహాలను సిద్దంచేసిందన్నారు. 8ఏళ్ల బిజెపి పాలన లో దేశ ప్రజలు విసిగి వేసారి పోయారన్నారు. నిత్యావ సరాలు, పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ సిలెండరు ధరలు విపరీతంగా పేరిగిన నేపథ్యంలో దేశ మంతటా ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నా రన్నారు. మరోసారి బిజెపి ప్రభుత్వానికి పట్టం కడితే దేశం సర్వనాశనమ వుతుందని ప్రజలకు అర్థమైందన్నారు. రాబోవు ఎన్నికల్లో అటు దేశంలోనూ ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

ఎప్పుడు ఎన్నికలు జరిగినా టీడీపీ విజయం తథ్యం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఎప్పుడు ఎన్నికలు జరిగినా టీడీపీ విజయ దుందుబి మోగిస్తుందని దానికి నిదర్శ నం చంద్రబాబు నాయుడుకు వచ్చే బహిరంగ సభలకు జనం, లోకేష్‌బాబు యువగళం పాదయాత్రకు వచ్చే జన సంద్రమే దిక్సూచి అని ఒంటిమిట్ట టీడీపీ ఉపాధ్యక్షులు గగ్గుటూరి మౌలాలి అన్నారు. ఈ గ్రామపంచాయతీలో మాజీ సర్పంచ్ గొల్లపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎస్ నరసింహులు, తొక్కన గంగయ్య అలాగే చిన్నపరెడ్డి ఆధ్వ ర్యంలో భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మం డల టీడీపీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, షఫీవుల్లా, మీనుగ వెంకటరమణ, ఆలూరి ప్రసాద్, జి.మౌలాలి, కిరణ్, ఆలూరి వెంకటసుబ్బయ్య, ఎంపి కృష్ణమూర్తి, ఉప సర్పంచ్ లక్ష్మీనరసయ్య, నరేష్, రవి, చిన్నపరెడ్డి, కనపర్తి వెంకటరెడ్డి, మహేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మెరుగైన నాణ్యతా ప్రమాణాలతో దంత వైద్యసేవలు

కళాశాలలో మరో నాలుగు ఎండిఎస్ కొత్త కోర్సులు- సాయంత్రం వేళలోనూ ఓపి సేవలకు శ్రీకారం- ఎత్తు, వంకర పళ్ళకు చికిత్సలు - అందుబాటులోకి ఇంప్లాంట్ చికిత్సలు- 'విశాలాంధ్ర'తో రిమ్స్ దంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.జోత్స్న

విశాలాంధ్ర-కడప : దంత వైద్య, విద్యా ప్రమాణాలు మరింత మెరుగుదలకు ప్రాధాన్యత ఇస్తున్నాము, సాధారణ బోధనతో పాటు, ఎల్సీడి ప్రొజెక్టర్ల ద్వారా బోధన చేస్తున్నాము, మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించామని కడప రిమ్స్ దంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.జోత్స్న తెలిపారు. కళాశాలలో గతేడాది నుంచి మరో నాలుగు పీజీ కొత్త కోర్సుల నిర్వహణకు శ్రీకారం చుట్టామని, ఇదే తరహాలో ఓపి వైద్య సేవల మెరుగుదలపై దృష్టి సారించామని, ఎత్తుడు, వంకర, రూట్ కెనాల్, ఇంప్లాంట్ వంటి సమస్యలకు ఆధునిక చికిత్సలు చేస్తున్నామని వివరించారు. డెంటల్ కళాశాలకు చెందిన సుమారు 100 మంది విద్యార్థులతో పాటు 23 మంది పీజీ విద్యార్థులు అందుబాటులోకి రావడంతో మెరుగైన వైద్య సేవలు అందించగలుగు తున్నామని పేర్కొన్నారు. సోమవారం ప్రభుత్వ దంత వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. జోత్స్నతో 'విశాలాంధ్ర' ముఖాముఖిలో దంతవైద్య కళాశాల, వైద్యసేవలపై విశాలాంధ్ర అడిగిన పలు ప్రశ్నలు, ఆమె ఇచ్చిన సమాధానాలలోకి వెళితే...

ప్రశ్న : డెంటల్ కోర్సుల వివరాలు ?

జవాబు : మా దంత వైద్య కళాశాలలో 100 మంది బిడిఎస్ విద్యార్థులకు అడ్మిషన్స్ జరుగుతాయి. ఓరల్ మెడిసిన్, ఓరల్ సర్జరీ, పెరియో డాంటిక్స్, ప్రాస్తో డాంటిక్స్, విభాగాలలో గుర్తింపు లభించిన 11 ఎండియస్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఓరల్ పేథాలజీ, ఎండో డాంటిక్స్, పీడో డాంటిక్స్, ఆర్థో డాంటిక్స్ విభాగాలకు గాను 12 సీట్లకు గతేడాది ఎండియస్ కోర్సులు ప్రారంభించారు.

ప్రశ్న : అవసరమైన మౌలిక వసతులు అన్నీ ఉన్నాయా ?

జవాబు : డెంటల్ కళాశాలలో విద్యార్థులకు ప్రాథమిక సదుపాయాలు సమకూర్చడం జరిగింది. విద్యార్థులకు డెంటల్ మెటీరియల్ సరఫరా మెరుగు చేయాల్సి ఉంది. హాస్టల్లో లైటింగ్ సదుపాయాలు కల్పన, తరగతి గదుల్లో కుర్చీలో, ఇతర బోధనా అవసరాలను ఏర్పాటుపై దృష్టి సారించాల్సి ఉంది.

ప్రశ్న : సిడిఎస్ సమావేశాలు సక్రమంగా నిర్వహిస్తున్నారా ?

జవాబు : నెలకొకసారి సిడిఎస్ సమావేశాలు నిర్వహిస్తాం. వారానికి ఒకసారి డీఎంఇ అధ్యక్షతన జ్యూమ్ మీటింగ్ జరుగుతుంది. కళాశాల అభివృద్ధి నిధి (సిడిఎస్) సమావేశానికి డిఎంఇ అధ్యక్షతన నిర్వహిస్తాం. ఇందులో కళాశాల సంబంధిత సమస్యలను ప్రస్తావించడం జరుగుతుంది. ఆయన ఆదేశాల మేరకు అవసరమైన సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటాం.

ప్రశ్న :ఫ్యాకల్టీ కొరత గురించి ఏం చెబుతారు ?

జవాబు : 9 ప్రొఫెసర్ పోస్టులకు 7 మంది ఉన్నారు. 20 అసోసియేట్ ప్రొఫెసర్లు గాను 6 మంది ఉన్నారు. 33 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు 31 మంది ఉన్నారు. 17 ట్యూటర్ పోస్టులకు గాను 10 మంది ఉన్నారు.

ప్రశ్న : ఓపి చికిత్సల వివరాలు తెలపండి ?

జవాబు : ప్రతిరోజు ఓపి కింద 140 మంది నుంచి 180 మంది వస్తున్నారు. మరింత వైద్య సదుపాయాలు మెరుగుదలకు కృషి చేస్తాం. గ్రామాలలోను, ప్రభుత్వ విద్యాలయాలలోను దంత వైద్య పరీక్షలు నిర్వహించి కొంత వరకు వైద్య చికిత్సలను అక్కడే అందించ గలుగుతున్నాము. దీనికి ప్రభుత్వం వారు అందించిన మొబైల్ డెంటల్ వ్యాన్‌ను వినియోగిస్తున్నాము. మిగిలిన పేషంట్లకు దంత వైద్యశాలలో చికిత్సలు అందించగలము. ఈ క్యాంపులు నిర్వహించడం వల్ల ఓపి పెరిగి ఎక్కువ మందికి వైద్యము అందించగలుగుతామని పేర్కొన్నారు. 8 విభాగాలలో పిజి కోర్సులు ఉండడం వల్ల గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది దంత వైద్య సేవలు మరింత పెరిగాయని డాక్టర్ జ్యోత్స్న తెలిపారు.

మార్నింగ్ విజిట్‌లో కమీషనర్

విశాలాంధ్ర - కడప కార్పొరేషన్ : కమిషనర్ జి సూర్య సాయి ప్రవీ ణ్ చంద్ ఐఏఎస్ అసిస్టెంట్ కలెక్టర్ భరద్వాజ్ ఐఏఎస్, మార్నింగ్ విసిట్లో భాగంగా పదవ డివిజన్ ముత్తరాసు పల్లి, అప్సర సర్కిల్ ప్రాంతాలను పరిశీలించారు. ముత్తరాశూ పల్లి రోడ్డు నందు డ్రైనేజ్ ఏర్పాటు చేయుటకు తగిన ప్రణాళికలను సిద్ధం చేసుకోవాల్సిందిగా ఇంజనీరింగ్ విభాగ అధికారులకు ఆదేశించారు. డివిజన్ నందు ఉన్నటువంటి గార్బేజ్ పాయింట్లు ఎప్పటికప్పుడు శుభ్రం చేయు విధంగా చర్యలు తీసుకోవాలని శానిటేషన్ విభాగా అధికారులకు ఆదేశించారు. నూతనంగా ఏర్పాటు చేస్తున్నటువంటి బ్యానర్స్ పై నగరపాలక చలానా రుసుమును ప్రింట్ అయ్యే విధంగా చర్యలు తీసుకో వాలని అందుకు తగిన ప్రణాళికలను చేపట్టవలసిందిగా టౌన్ ప్లానింగ్ విభాగ అధికారులకు ఆదేశించారు. కొండాయపల్లి ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఉన్నటువంటి కల్వర్టు నందు నీటి ప్రవాహం సజావుగా వేలుటకు తగిన చర్యలు తీసుకోవాలని అందుకు చేయవలసిన పనులను తక్షణమే చేయు విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా ఇంజనీరింగ్ విభాగ అధికారులకు ఆదేశించారు. అనంతరం అప్సరా సర్కిల్ ఉన్నటువంటి పలు డ్రైనేజీ పనులను మరియు కల్వర్టు పనులను పరిశీలిస్తూ నీటి ప్రవాహం సజావుగా వెళ్ళుటకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మద్రాస్ రోడ్ నందు ట్రాఫిక్ ఇబ్బందిని తొలగించుటకు వీధి దీపాల పోలీసులను షిఫ్ట్ చేయాలని ఏపీఎస్పీడీసీఎల్ శాఖ వారికి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సూచించారు.

సబ్ రిజిస్ట్రార్ అవినీతిపై ప్రశ్నిస్తున్న వరద

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: సబ్ రిజిస్ట్రార్ కార్యాల యంలో జరుగు తున్న అవినీతి అక్రమాలపై మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి సబ్ రిజిస్ట్రారు రామలక్షుమ్మను నిలదీశారు. సోమవారం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి స్వయంగా వెళ్లి అక్కడ పనిచేస్తున్న రిజిస్ట్రార్ సిబ్బంది చేస్తున్న అవినీతి అక్రమాలపై ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి కనుసన్నల్లో సబ్ రిజిస్ట్రారు కార్యాలయ సిబ్బంది పనిచేస్తూ అవినీతి అక్రమాలతో ప్రజల నుండి లక్షలాది రూపా యలు వసూలు చేస్తున్నారని ఆరోపించా రు. ప్రభుత్వ చలానాతో పాటు రిజిస్ట్రారు మరియు సిబ్బందికి అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు ప్రభుత్వ చలానా తప్ప మరే ఇతర డబ్బులు చెల్లించరాదన్నారు. అదనంగా డబ్బులు వసూలు చేసిన ఎడల ఏసీబీకి అవినీతి అధికారులను పట్టించాలని ప్రజలకు సూచించారు.

తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరం

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి: తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కర మని లక్కిరెడ్డిపల్లె ప్రాజెక్టు సిడిపిఓ పద్మావతి పేర్కొన్నా రు. తల్లిపాలు వారోత్సవాలలో భాగంగా సోమవారం స్థానిక బాలసదనం సమీపోలో ఉన్న అంగన్వాడి కేంద్రం నుంచి ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు ముర్రిపాలు తాపించాలన్నారు. గర్భం దాల్చిన వెంటనే అంగన్వాడి కేంద్రంలోనూ ఆయా గ్రామాల వద్ద పేరు నమోదు చేయించు కోవాలన్నారు. శిశువు పెరుగుదల నుంచి ఎప్పటిక ప్పుడు పరిశీ లించాలన్నారు. ప్రతినెల డాక్టర్ను సంప్రదించి టీకాలు తప్పని సరిగా వేయించుకోవాలన్నారు. అంగ న్వాడి కేంద్రాల్లో ప్రభుత్వం అందిస్తున్న జగనన్న బాలామృతం పాలు గుడ్లు ఆకుకూరలు సక్రమంగా తీసుకోవాలన్నారు. బిడ్డకు రెండు సంవత్సరాలు వచ్చే అంతవరకు తల్లిపాలు తప్పనిసరిగా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ అంగన్వాడి కార్యకర్తలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

నిత్యావసర ధరలు తగ్గించాలి

విశాలాంధ్ర- కొండాపురం: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభి స్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ పార్టీ ఆదేశాల మేరకు సీపీఐ, ఏఐటీయూ సీల ఆధ్వర్యంలో ధరల పెరుగుదలను నిరసి స్తూ స్థానిక బైపాస్ రోడ్డు నందు నిరసన చేపట్టారు. ఈ సంద ర్భంగా సీపీఐ మండల కార్యదర్శి మనోహర్‌బాబు, ఏఐటీయూసీ మండల ప్రధాన కార్యదర్శి వెంకటరమణలు మాట్లాడుతూ ఇప్పటికే పెరిగిన డీజిల్, పెట్రోల్, వంటగ్యాస్, కరెంట్ చార్జీలతో సాధారణ ప్రజలు అతలాకుతలం అవుతుంటే దీనికి తోడు నిత్యావసర సరుకుల ధరలు అమాంతం పెరగడంతో ఇబ్బందులు ఎదుర్కుం టుంటే దీనికి తోడు కూరగాయల ధరలు ఆకాశాన్నం టుడంతో పేదవాడు కడుపునిండా అన్నం తినే పరిస్థితి కూడ లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలను రక్షిం చాల్సిన ప్రభుత్వాలే ఇలా పేదవాళ్ల జీవితాలతో చెలగాటం ఆడటం దేశ వ్యవస్థకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి వెంటనే ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకర ణను ఆపాలని కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు ఫ్యాక్టరీ ని నిర్మించాలని, మణిపూర్ ఘటనలో నిందితులను కఠినం గా శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రజా గాయకుడు గద్దర్ మృతికి సంతాపంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జయంతు, రామయ్య, ప్రభాకర్, పాల్గొన్నారు.

తాగునీటి వసతి కల్పించిన డాక్టర్ కార్తీక్ కుమార్

విశాలాంధ్ర- పోరుమామిళ్ల : రాయల సీమలోని అతిపెద్ద చెరు వు అయినా పోరు మామి ళ్ల చెరువు కట్టపై వెలసిన భైరవ స్వామి ఆలయంకు ఉచితంగా త్రాగునీటి వసతి కల్పించిన డాక్టర్ కార్తీక్ కుమార్ చిన్నపిల్లల స్పెషలిస్ట్ శ్రీ భాగ్యలక్ష్మి హాస్పిటల్ వారు ఏర్పాటు చేశారు. భైరవ స్వామి ఆలయం దినదిన అభివృద్ధి చెందుతుందని భక్తులు సౌక ర్యార్థం మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయడం అభినందించ దగ్గ విష యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మీ అసోసియేషన్ ప్రెసి డెంట్ రాముడు, రుద్రవరపు శ్రీనివాసులు, రంగసముద్రం పంచా యతీ ఉపసర్పంచ్ ప్రసాద్, సంఘ వసంత రాయల్, శేఖర్, రచ యిత బొల్లు రామ్మోహన్, రుద్రవరపు వెంకటేశ్వర్లు, బాలచంద్ర, శేఖర్, వీరభద్రుడు, రమణ పాల్గొన్నారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా

ఫిర్యాదులపై సత్వరం స్పందించి న్యాయం చేయాలి : ఎస్పీ

విశాలాంధ్ర-కడప : జిల్లాలో బాధితులు పోలీసు శాఖకు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ అన్బురాజన్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరం లోని జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ 'స్పందన' కార్యక్రమంలో బాధితులతో స్వయంగా ముఖాముఖి మాట్లాడి, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారి సమస్యలను తెలుసుకున్నారు. 'స్పందన' ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. సైబర్ క్రైమ్ బారిన పడ్డ బాధితులు ఫిర్యాదు మేరకు సంబంధిత పోలీస్ అధికారులకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్.పి సూచించారు.

చేనేతలను విస్మరిస్తే పోరాటాలు తప్పవు

సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర ప్రభుత్వానికి హెచ్చరిక

విశాలాంధ్ర -కడప : చేనేతలను విస్మరిస్తే పోరాటాలు తప్పవని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సోమవారం ఉదయం జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా మైలవరం మండలంలోని వేపరాల గ్రామం లోని చౌడేశ్వరి కళ్యాణ మండపం లో చేనేత సంఘం జిల్లా అధ్యక్షుడు వరప్రసాద్ అధ్యక్షతన ఈ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి చంద్ర చేనేత సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శ బందెల ఓబయలు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో వ్యవసాయం తరువాత రెండవ అతిపెద్ద పరిశ్రమ అయినటువంటి చేనేత ఒకప్పుడు మూడు పువ్వులు ఆరు కాయలుగా విలసిల్లినటువంటి చేనేత పరిశ్రమ బ్రిటిష్ ప్రభుత్వం లో 1818 లో కలకత్తాకు 15 కిలోమీటర్ల దూరంలో బట్టలు మిల్లుని ఏర్పాటు చేయటం వలన చేనేత పరిశ్రమ తీవ్రమైన సంక్షోభంలోకి నెట్టబడిందని తెలిపారు. బ్రిటిష్ పాలకులు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక పాలనను వ్యతిరేకిస్తూ స్వాతంత్రం మా జన్మ హక్కు అని దేశవ్యాప్తంగా అనేక నిరసనలు ఆందోళన లు జరుగుతున్న క్రమంలో గాంధీ విదేశీ వస్త్రాలను బహిష్కరించండి స్వదేశీ వస్త్రాలను ధరించండి అని 1921లో ఇచ్చిన పిలుపుని అందుకుని దేశంలోని అనేక గ్రామాల్లో విదేశీ వస్త్రాలను రోడ్ల మీదకు తీసుకువచ్చి కాల్చిన సంఘటనలు జరిగాయని అన్నారు. ఇది తెలుసుకున్న బ్రిటిష్ పాలకులు అనేక ప్రాంతాలలో స్త్రీలను వివస్త్రలను చేసి పురుషులను చిత్రహింసల పాలు చేస్తే ఈ దమనకాండ కు దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజలు రోడ్ల మీదకు వచ్చి నిరసన ప్రదర్శనలు చేసి బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా స్వాతంత్ర సంగ్రామాన్ని ఒక మలుపు తిప్పిన విషయం అందరికి తెలిసినదేనని పేర్కొన్నారు. మనచేనేత ఉద్యమం అటువంటి చేనేత ఉద్యమాన్ని గుర్తించి ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం గా కేంద్ర ప్రభుత్వం ప్రకటించటం హర్షనీయం అని అయితే చేనేతను రక్షిస్తామని గద్దెనెక్కిన పాలకులు వాటిని విస్మరించి చేనేతను తీవ్రమైన సంక్షోభంలోకి నెడుతున్నారని ఆరోపించారు. బ్రిటిష్ కాలంలో కూడా చేనేత పైన ఎటువంటి పన్ను లేదని మన రాజ్యాంగంలోని ఆర్టికల్ 43 ప్రకారం గ్రామీణ కుటీర పరిశ్రమల జాబితాలో చేర్చి పన్నులేకుండా చేశారని కానీ ఇప్పుడు జీఎస్టీ పేరుతో చేనేత పై పన్ను విధించి చేనేత పరిశ్రమను అంపశయ్య పైకి నెట్టి వేయడం సోచనీయం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చేనేతకు కేటాయించిన 11 రకాల రిజర్వేషన్ చట్టాన్ని కఠినంగా అమలు చేయకుండా మిల్లు మరియు పవర్ లూమ్ వారు ఈ 11 రకాలను తయారు చేస్తున్నప్పటికీ వారి మీద ఎటువంటి చర్యలు చేపట్టకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉదాసీనంగా వ్యవహరించటం సరికాదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తమ 45 లక్షల కోట్ల బడ్జెట్లో చేనేతకు కేవలం 200 కోట్ల రూపాయల కేటాయించడం చాలా దారుణమని ఈ సందర్భంగా రాజ్యసభలో వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి 200 కోట్ల రూపాయల కేటాయించడం దారుణం అని 25 వేల కోట్ల రూపాయలు కనీసం కేటాయించాలని రాజ్యసభలో కోరటం హర్షనీయం అన్నారు. అదే సందర్భంలో ఈ రాష్ట్రానికి సంబంధించినటువంటి బడ్జెట్లో వారు చెప్పిన దామాషా ప్రకారం చూసుకుంటే 2500 కోట్ల రూపాయల కేటాయించవలసి ఉండగా రాష్ట్ర ప్రభుత్వం కూడా 200 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించి చేనేతలకు తీవ్రమైన అన్యాయం చేసిందిని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో జరుగుతున్నటువంటి జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఈ క్రింది డిమాండ్లను తోటి ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో జాతీయ చేనేత దినోత్సవం జరుపుకుంటూ ఈక్రింది డిమాండ్ల సాధనకోసం కృషిచేస్తున్నదన్నారు. మైలవరం మండలంలోని ఎక్స్ఎల్ పార్కును అభివృద్ధి చేయాలని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ సదస్సులో సిపిఐ జమ్మలమడుగు కార్యదర్శి ప్రసాద్ మైలవరం మండల కార్యదర్శి కృష్ణయ్య మునిరెడ్డి వెంకటరమణ ధనుంజయ మధు ప్రసాదు గురుస్వామి జయశంకర గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం చేనేత మండల నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షులుగా ధనుంజయ కార్యదర్శిగా వెంకటరమణ మరో 10 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం ఈనెల 11వ తేదీన చేనేత సమస్యలపై ఆర్డీవో కార్యాల వద్ద ఆందోళన కార్యక్రమం ఉందని వారన్నారు.

రవీంద్రనాథ్ ఠాగూర్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జనగణమన ఉత్తమ గీతాన్ని దేశానికి అందించిన రవీంద్రనాథ్ ఠాగూర్‌ను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రముఖులు కొండ సుబ్బయ్య అన్నారు. సోమవారం ఠాగూర్ 83 వర్ధంతి సందర్భంగా కడప హబీబుల్లా వీధిలో ఉన్న ఎంసిపిఎస్ పాఠశాల నందు ఘనంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగినది. రాయల్ రషీద్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా. కొండ సుబ్బయ్య పాఠశాల హెచ్ఎం నిర్మల దేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రవీంద్రనాథ్ రచించిన జనగణమన గీతాన్ని ప్రపంచ దేశాల్లో కూడా గుర్తింపు పొందిందని ఎంతో ప్రతిష్టమైన నోబుల్ అవార్డు ను రవీంద్రనాథ్ ఠాగూర్ పొందడం ఎంతో విశేషమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఆర్ సంస్థ అధ్యక్షులు రాయల్ కరిముల్లా నగర ప్రముఖులు అల్లా ప్రకాష్, నాదెళ్ల దస్తగిరి, బాలయ్య, అమర్నాథ్, స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిభిరం పోస్టర్లు ఆవిష్కరణ



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగర మేయర్ కొత్తమద్ది సురేష్ బాబు జన్మదిన సందర్భంగా మార్కెట్ యార్డ్ డైరెక్టర్, రక్షణ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు పల్లెకొండు సంపత్ మరియు చైతల్యల ఆధ్వర్యంలో అవ్వారు హాస్పిటల్ వారి సహకారంతో ఈ నెల 9 వ తేదీ ఉదయం 9గంటల నుండి మార్కెట్ యార్డ్ నందు ఉచిత మెగా వైద్య శిభిరం ఏర్పాటు చేసారు. ఇందులో డాక్టర్ శిరీష స్త్రీల సంబంధిత వ్యాధులకు మరియు డాక్టర్ అర్జున్ జనరల్ మెడిసిన్‌కు మరియు దంత వైద్యులు డాక్టర్ అనంతరామ్ పాల్గొని ఉచితంగా మందులు కూడా ఇవ్వనున్నారు. ఈ అవకాశం కడప నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అందుకు సంబందించిన పోస్టర్ లను మేయర్ కుమారుడు అమరేష్ బుషి చేతుల మీదుగా ఆవిష్కరణ చేసారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బంగారు నాగయ్య, డాక్టర్స్ విభాగం అధ్యక్షులు శివా నాయక్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు గోపాల కృష్ణ, రామకృష్ణ, నాగేంద్ర నాయక్, సుజిత, పాల్గొన్నారు.

ఫ్లయాష్‌పై స్పందనలో ఫిర్యాదు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల పట్టణ ప్రధాన రహదారుల గుండా రవాణా సమయంలో వెదజల్లబడుతున్న ఫ్లయాష్ బూడిద వ్యవహారంపై సోమవారం నగర పంచాయతీ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. ఆర్టీపీపీ నుండి ఇక్కడి జువారి సిమెంటు కర్మాగారా నికి ఫ్లయాష్ రవాణా చేస్తున్న సమయంలో టిప్పర్ల ద్వారా రోడ్లపై వెదజల్లబడుతున్న ఫ్లయాష్ కారణంగా పట్టణ వాసులు ఎదుర్కొంటున్న కష్టాలపై పలువురు అభ్యుదయ వాదులు స్పందనలో లిఖితపూర్వక ఫిర్యాదును మున్సిపల్ చైర్మన్ మూలె హర్ష వర్ధన్‌రెడ్డి, కమీషనర్ పగడాల జగన్నాథ్‌ల కు అందజేశా రు. అలాగే మరో ఫిర్యాదులో పట్టణంలో విచ్చల విడిగా సంచ రిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న పందులు, కుక్కలను నియంత్రించాలని లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు.

డిజిటల్ తరగతులు ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని పలుగురోళ్ల పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిజిటల్ క్లాసులను మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రతి విధ్యార్థి చదువుకోవాలనే లక్ష్యంతో మనబడి నాడు-నేడు ద్వారా పాఠశాలలను సుందరంగ తీర్చిదిద్ది, చదువుతున్న ప్రతి విధ్యార్థికి ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫాం అందించి విధ్యార్థులకు డిజిటల్ క్లాసుల ద్వారా విధ్యాబోధణలు అందించాలని ఈ కారక్రమం చేపట్టడం జరిగిందన్నారు. దీని ద్వారా విధ్యార్థులకు మంచి విధ్యాభోధనలు కూడ ఉంటాయని విధ్యార్థులకు అమ్మఒడి, జగనన్న వసతిదీవెన, విద్యాదీవెన పథకాలు అందించడం జరిగిందన్నారు. విద్య, వైద్యానికి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నామని అన్నారు. అనంతరం విధ్యార్థులతో కలిసి ఎమ్మెల్యే ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో బి.మఠం జడ్పీటీసీ సభ్యులు రామగోవిందారెడ్డి, ఎంపీపీ వీరనారాయణ రెడ్డి, పలుగురోళ్లపల్లె సర్పంచ్ భర్త జయన్న, ఉపసర్పంచ్ దుగ్గిరెడ్డి, వాటర్‌షెడ్ చైర్మెన్ రామకృష్ణరెడ్డి, ఉపాధ్యక్షురాలు భర్త పుల్లయ్య, కన్వీనర్ రాజానాయుడు, ఎంపీడీఓ వెంగమునిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూర్యనారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులను సత్కరించుకోవడం అభినందనీయం



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని మగ్గంపై వస్త్ర నైపుణ్యం సాధించిన చేనేత కార్మికులను సత్కరించుకోవడం ఎంతైనా అభి నందనీయమని తొగటవీర క్షత్రియ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోడెం వీరాంజనేయప్రసాద్ పేర్కొన్నారు. వైఎస్ఆర్ ప్రెస్ క్లబ్‌లో 73 మంది చేనేత కార్మికులను ఘనంగా సత్కరించి జ్ఞాపిక, ప్రసంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ రంగం తర్వాత అతిపెద్ద కుటీర పరిశ్రమ అయిన చేనేత రంగం దేశ సంస్కృతి వైభవాలకు ప్రాణం పోసిందన్నారు. ప్రభుత్వాలు చేనేత కార్మికులను ఆదుకొని వారి సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చేనేత పరిశ్రమ అభివృద్ధికి బాటలు వేయాలన్నారు. చేనేత వస్త్రాలపై జిఎస్టి రద్దు చేయాల న్నారు. చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకోకుండా వారి సంక్షేమానికి కొత్త పథకాలు తీసుకురావాలన్నారు. చేనేత కార్మికుల పిల్లలకు ప్రత్యేక స్కాలర్‌షిప్‌లు ప్రకటించి రైతుల తరహాల్లో ఆత్మహత్యలు చేసుకున్న చేనేత కార్మికులకు రూ. 10 లు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా చేనేత కార్మికుడి చిత్రంతో కూడిన ప్రత్యేక తపాలా బిల్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముద్ర డ్యాన్స్ అకాడమి స్కూల్ చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నా యి. అనంతరం చేనేత కార్మికులు భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో తొగటవీర క్షత్రియ సంఘం నాయకులు బండారు రఘురామయ్య, బొమ్మిశెట్టి క్రిష్ణమూర్తి, గోవిందు నాగరాజు, బొమ్మల వెంకటరత్నం, సిఆర్ఐ సునీల్ జయంత్, పరిశే నారాయణ స్వామి, కళ్యాసుధాకర్, ఉప్పు సుబ్బరాయుడు, చౌడం లక్ష్మినారాయణ, చౌడం సూరిబాబు, వెంకటనారాయణ, నాగార్జున, డాక్టర్ పట్టెం ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.

మా నినాదం కూడా వైనాట్ పులివెందుల: కాంగ్రెస్



విశాలాంధ్ర-పులివెందుల: మా నినాదం కూడా వైనాట్ పులివెందుల అని కాంగ్రెస్‌పార్టీ పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వేలూరు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన పులివెందుల రూరల్, వేముల మండల నాయకులు కె తిరుపాల్‌రెడ్డి, మహేంద్రలతో కలిసి విలేకరులతో మాట్లాడుతూమా వైనాట్ పులివెందుల అనే పదం ఉచ్చరించే హక్కు ఒక్క కాంగ్రెస్ పార్టీకే ఉందన్నారు. పులివెందుల అసెంబ్లీ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు మొత్తం 16 సార్లు ఎన్నికలు జరిగాయన్నారు. ఇందులో 12సార్లు కాంగ్రెస్ పార్టీ పులివెందుల అసెంబ్లీ నుంచిఘన విజయం సాధించింది అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో దేశమంతటా కాంగ్రెస్ పార్టీ గాలి వీస్తోందన్నారు. 2024 ఎన్నికల్లో అటు దేశంలోనూ ఇటు రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో పులివెందుల గడ్డపై కాంగ్రెస్ పార్టీ మరోసారి జెండా ఎగురవేస్తుందని శ్రీనివాస్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఇటీవల చంద్రబాబు బహిరంగ సభ సందర్భంగా పులివెందుల పట్టణంలో టిడిపి నాయకుడు బీటెక్ రవి వై నాట్ పులివెందుల అనడం పద్ధతి కాదన్నారు. అది ఒక హక్కు కాంగ్రెస్ పార్టీకే ఉంటుందని దీంతో తాము కూడా ఇకనుంచి వై నాట్ పులివెందుల నినాదంతో ముందుకు వెళ్దాం అన్నారు. కార్యక్రమంలో పులివెందుల రూరల్ వేముల మండల నాయకులు తిరుపాల్ రెడ్డి మహేంద్రలు పాల్గొన్నారు.

కృపావతికి డాక్టరేట్ ప్రదానం

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం భూ విజ్ఞాన శాస్త్ర విభాగ పరిశోధకురాలు చింతల కృపావతికి విశ్వవిద్యాలయం డాక్టరేట్ ను ప్రకటించింది. భూ విజ్ఞాన శాస్త్ర శాఖ సహ ఆచార్యులు డా. యస్. శ్రీనివాస్ గౌడ్ పర్యవేక్షణలో "మొగమురేరు నది పరివాహక ప్రాంత పరిశోధనాత్మక విశ్లేషణ రిమోట్ సెన్సింగ్ అండ్ జియోగ్రాఫికల్ ఇన్ఫర్మేషన్ సిస్టం సాంకేతికతో కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్" అనే అంశంపైన చింతల కృపావతి విస్తృత పరిశోధనలు చేసి రూపొందించిన గ్రంథా న్ని విశ్వవిద్యాలయ పరీక్షల విభాగానికి సమర్పించారు. వైవీయూ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ మార్గదర్శకం మేరకు నియమితులైన నిపుణుల బృందం, పరిశోధకురాలు చింతల కృపావతి రూపొందించిన పరిశోధన గ్రంథం అధ్యయనం చేసి డాక్టరేట్ అర్హత ఉందంటూ ధ్రువీకరించారు. ఈ మేరకు డాక్టరేట్ ప్రొసీడింగ్స్ను వైవీయూ పరీక్షల నిర్వహణ అధికారి ఆచార్య నల్లపురెడ్డి ఈశ్వర రెడ్డి జారీ చేశారు. పరిశోధనలను కొనసాగించుటకై సి. కృపావతికి, న్యూఢిల్లీకి చెందిన డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఐదేళ్ల ఇన్స్పైర్ ఫెలోషిప్ రూపంలో ఆర్థిక సాయం చేసింది. డి.ఎస్.టి ఇన్స్పైర్ ఫెలోషిప్ ను ఎంఎస్సీ ఫస్ట్ ర్యాంక్ స్టూడెంట్‌కు పీహెచ్‌డీ చేయడానికి ఇచ్చే ప్రతిష్టాత్మక ఆర్థిక సహాయం లభించింది.

పేదల కాలనీలకు మౌలిక వసతులు కల్పించాలి : సీపీఐ



విశాలాంధ్ర - మైదుకూరు : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి పి. శ్రీరాములు ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి ఏ.వి.శివరామ్ లు మాట్లాడుతూ గత 25 సంవత్సరాల క్రిందట ఏర్పడిన పేదల కాలనీలైన వీణ విజయరామరాజు కాలనీ, చెంచు కాలనీ, వెంకటసుబ్బయ్య కాలనీ, దస్తగిరి పేట, సాయినాధపురం లాంటి కాలనీలకు ఎలాంటి మౌలిక వసతులు కల్పించలేదని, పలుమార్లు విజ్ఞప్తులు చేసినా స్పందించలేదని, గత రెండు మూడు సంవత్సరాల కిందట ఏర్పడిన ధనవంతుల కాలనీలకు రోడ్లు, డ్రైనేజీ లను మంజూరు చేసిందని దీనిని బట్టి పాలకులు, అధికారులు పేదల కాలనీలకు మౌలిక వసతులు కల్పించకుండా పెద్దల కాలనీలకు మాత్రమే అన్ని వసతులు కల్పించడం చూస్తుంటే పేదల కాలనీ ప్రజల ఓట్ల కోసమే పాలకులు చూడడం బాధాకరమని వారు అన్నారు. కావున వెంటనే 20వ తేదీ లోపు పనులు ప్రారంభించకుంటే 21వ తేదీ నుండి భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో వివిధ రకాల ఆందోళనలు చేస్తామని దీనికి బాధ్యత మున్సిపాలిటీ అధికారులు, పాలకులే వహించాలని తెలియజేశారు. ధర్నా తదనంతరము మున్సిపల్ అధికారి సుబ్బరాయుడు కి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యవర్గ సభ్యులు పి.భాస్కర్, బి.వి. శ్రీనివాసులు, బి.పీరయ్య, లక్ష్మయ్య, బాబు, ఓబులేసు, భరత్, దానం, సుబ్బమ్మ, లక్ష్మమ్మ, రామసుబ్బమ్మ, మరియమ్మ, బసీర్నుసా, రాణి, వెంకట లచ్చమ్మ, సౌరమ్మ, వసంతమ్మ మరియు కాలనీలోని ప్రజలు పాల్గొన్నారు.

సిపిఐ బస్సు యాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-వేంపల్లె: రాష్ట్రాన్ని రక్షించండి దేశాన్ని కాపాడండి పేరుతో ఈ నెల 17 నుంచి సెప్టెంబర్ 8 వరకు 26 జిల్లాల్లో నిర్వహించనున్న సీపీఐ బస్సు యాత్రను జయ ప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్రహ్మణ్యం' సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు కోరారు. స్థానిక ఎస్టియు ఆఫీసు నందు సోమవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని రక్షించండి దిదేశాన్ని కాపాడండి పేరుతో జరిగే సిపిఐ 26 జిల్లాల బస్సు యాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమ పాలన విస్మరించి ప్రజా వ్యతిరేక విధానాలను అమలు పరుస్తూ కేంద్రంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు గాలికి వదిలేసి అధికారమే పరమావధిగా ప్రభుత్వాలను నడుపుతున్న నేపథ్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, తిరోగమన విధానాలను ఎండగట్టడానికి తద్వారా ప్రజలను చైతన్యం చేయడానికి సిపిఐ ఈ యాత్ర చేపట్టిందని తెలిపారు ఆగస్టు 17వ తేదీ విశాఖలో ప్రారంభమయ్యే ఈ యాత్ర కడప జిల్లాకు 30వ తేదీ చేరుకుంటుందని జిల్లాలో రెండు రోజులపాటు ఈ యాత్ర సాగుతుందని యాత్రలో సిపిఐ జాతీయ నాయకులు రాష్ట్ర నాయకులు పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో సిపిఐ పులివెందుల ఏరియా సహాయ కార్యదర్శి భాష, జిల్లా సమితి సభ్యులు ఓబయ్య, ఈశ్వరయ్య, పాల్గొన్నారు.

సంబరాల్లో యూత్ కాంగ్రెస్ నేతలు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎంపీగా సభ్యత్వం పునరుద్ధరిస్తూ లోక్సభ సచివాలయం నోటిఫికేషన్ విడుదల చేసిన శుభ సందర్భంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొజ్జా తిరుమలేష్ ఆధ్వర్యం లో యూత్ కాంగ్రెస్ నాయకులతో కలసి కడప నగరంలో టపాసులు కాల్చి, స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిసిసి డెలిగేట్ బండి జకరయ్య హాజరయ్యారు. వారు మాట్లాడుతూ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్ర వల్ల ప్రజల్లో వచ్చిన ఆదరణ చూసి ఓర్వలేక బిజెపి ప్రభుత్వం కక్ష పూరిత చర్యను ఖండిస్తూ సూరత్ కోర్టు ఇచ్చిన తీర్పును కొట్టివేస్తూ మళ్లీ పార్లమెంట్ సభ్యత్వం పునరుద్ధరించడానికి స్టే ఇవ్వడంతో రాహుల్ గాంధీ యొక్క నిజాయితీ ఏంటో భారతదేశం మొత్తం తెలిసిందన్నారు. సుప్రీంకోర్టు తీర్పుతో దేశంలో కోట్లాది ప్రజలు ఆనందోత్సవంలో ఉన్నారని అందులో భాగంగా యువతతో కలిసి సంబరా లు జరుపుకుంటున్నామని అన్నారు. 2024లో రాహుల్ గాంధీ దేశానికి ప్రధాని కావడం తథ్యమని అందుకు యూత్ కాంగ్రెస్ నిర్విరామంగా కృషి చేస్తాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ భువన ఏకాదశి రెడ్డి ప్రొద్దుటూరు అసెంబ్లీ అధ్యక్షుడు వంశీ యాదవ్ యూత్ కాంగ్రెస్ నాయకులు రాజేష్, అనిల్, సాయి, అరుణ్ రెడ్డి, కార్తీక్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

భ్రూణ హత్యలపై అవగాహన కల్పించాలి: ఆర్డీవో



విశాలాంధ్ర-పులివెందుల: భ్రూణ హత్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆర్డీవో వెంకటేసులు అన్నారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో సోమవారం "సబ్ డిస్ట్రిక్ట్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రో ప్రియేట్ ఆథారిటీ, సబ్ డిస్ట్రిక్ట్ లెవెల్ అడ్వైసర్ కమిటీ యాక్ట్‌పై సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ లింగనిష్పత్తి భ్రూణ హత్యలు నివారణ కొరకు స్కానింగ్ కేంద్రాల పై పూర్తి స్థాయి నిఘా ఉంచాలన్నారు. అలాగే ,కళాజాత బృందాల ద్వారా అవగాహనా సదస్సులు నిర్వహించిన తద్వారా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలలన్నారు. అంగన్వాడి , ఆశా, ఆరోగ్య కార్యకర్తలను కూడా ఈ కార్యక్రమా లలో భాగస్వామ్యం చేయాల న్నారు. బే టీ బచావో...భేటీ పడావొ కార్యక్రమాలు చురుగ్గా చేయాలన్నారు. గర్భవతులు ద్వారా డికాయ్ ఆపరేషన్స్ చేయిం చాలని రెవిన్యూ డివిజన్ అధికారి తెలియ చేశారు. కార్యక్రమం లో ఇంచార్జ్ డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి అరిపుల్లా,. ప్రాంతీయ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ డేవిడ్ సెల్వరాజు, గైనకాలజిస్ట్ డాక్టర్ లక్ష్మి ప్రియ, డాక్టర్ శుభ శ్రీ, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు. హెల్త్ ఎడ్యుకేటర్ మల్లయ్య, సీనియర్ అసిస్టెంట్ నరేష్ ,బాషా తదితరులు పాల్గొన్నారు.

తగ్గిన పంటల సాగు విస్తీర్ణం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో 782 హెక్టార్లలో పత్తి పంట సాగవుతుందని వ్యవసాయశాఖ అంచనా వేయగా అందుకు భిన్నంగా ఇప్పటి వరకు కేవలం 23 హెక్టార్లలో మాత్రమే పత్తిపంటను రైతులు సాగు చేయడం జరిగింది. వరి 657 హెక్టార్లకు గాను 216 హెక్టార్లలో, కంది 130 హెక్టార్లకు గాను ఇప్పటి వరకు ఒక హెక్టారులో కూడా సాగుకాకపోవడం గమనార్హం. అలాగే ఉద్దిపంటకు సంబందించి 223 హెక్టార్లలో సాగుకావాల్సి ఉండగా ఇప్పటి వరకు ఒక హెక్టారులో మాత్రమే సాగైంది. ప్రొద్దుతిరుగుడు 44 హెక్టార్లకు గాను మూడు హెక్టార్లలో మాత్రమే రైతులు సాగుచేశారు. ఉల్లి పంట 47 హెక్టార్లకు గాను 43 హెక్టార్లలో సాగైనట్లు వ్యవసాయ శాఖ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. వర్షపాతానికి సంబందించి జూన్ మాసంలో 67 మి.మీ. కురవాల్సి ఉండగా కేవలం 18.4మి.మీ. మాత్రమే కురిసింది. అయితే జులై మాసంలో 96 మి.మీ. కురవాల్సి ఉండగా తుఫాన్ కారణంగా 94 మి.మీ. నమోదు కావడం జరిగింది. మొత్తంగా ఈ ఖరీఫ్‌లో ఆశించిన మేరకు వర్షాలు కురవకపోవడంతో కర్షకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలోనే రైతన్నలు పంటల సాగుపై విముఖత ప్రదర్శిస్తున్నట్లు పరిస్థితి స్పష్టం చేస్తోంది.

రూ. 4వేల ఆర్థిక సాయం



విశాలాంధ్ర-పులివెందుల: సింహాద్రిపురం పంచాయతీ పరిధిలోని తంగ్రీకొడులు వల్లెపు రోశన్న, రాఘవయ్యల జ్ఞాపకార్థకం రోశన్న మనమడు రాఘవయ్య కుమారుడు రాఘవేంద్ర నేత్రసేకర ణ కార్యక్రమాల నిర్వహణ ఖర్చుల నిమిత్తం రూ. 4వేలు ఆర్థికసా యం అందించారు. ఈ మొత్తాన్ని సోమవారం స్థానిక నేత్ర సేకరణ కేంద్రంలో స్నేహిత అమృతహస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజుకు అందజేశారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర మాట్లాడుతూ ఎన్నో వ్యయ ప్రయాసాలకు తట్టుకుని అంధత్వ నివారణ కోసం మృతి చెందిన వారి కుటుంబాలను ఒప్పించి కార్నియాలను సేకరించడం ఎంతో అభినందనీయమన్నారు. అందుకు మాకు తోచిన సహాయం అందించామని ముందు ముందు మా శక్తి మేరకు మరింత సహకారం అందిస్తామని రాఘవేంద్ర హామీనిచ్చా రు. ఆర్థిక సాయం అందించిన రాఘవేంద్రను అభినందించారు. కార్యక్రమంలో రాఘవేంద్ర మిత్రబృందం, సేవాసమితి పట్టణ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, నేత్రనిధి టెక్నీషియన్ హరీష్ పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల



విశాలాంధ్ర- పోరుమామిళ్ల : ఒక హిందుత్వ సంస్కృతి సాంప్ర దా యాలను కాపాడాలని కంకణం కట్టుకున్న హిందు ఉపాధ్యాయ సమితి వ్యవస్థాపకులు ,జాతీయ అధ్యక్షులు, ఉపాధ్యాయుడు దేగల మహేష్ బైకు యాత్ర చేపడుతూ అను కోకుండా మండలంలోని రామేశ్వర గ్రామ పాఠశాలను సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో మీ యొక్క కృషి అభినందనీయమన్నారు. పాఠశాలను ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ఉంచటం ఆనందదాయకంగా ఉందన్నారు. హిందూ ఉపాధ్యాయ సమితి ఆధ్వర్యంలో జాతీయ అవార్డును ప్రదానం చేస్తామన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణారెడ్డిని శాలువతో ఘనంగా సత్కరించారు.

పేదల ఆకలి తీర్చడమే పరమానందం



విశాలాంధ్ర-ఒంటిమిట్ట : పేదల ఆకలి తీర్చడంలోనే పరమానందంతో పాటు పుణ్యం పురుషార్థం ఉంటుందని టీడీపీ రాజంపేట అసెంబ్లీ బీసీసెల్ అధ్యక్షులు మీనుగ వెంకటరమణ అన్నారు. సోమవారం కడప రాజంపేట -చెన్నై ప్రధాన రహదారిలో ఉన్న కాశీవిశ్వేశ్వర దేవాలయం నందు సిద్దవటం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు డీసీ సుబ్బయ్య, హెచ్ఎం టీవీ రిపోర్టర్ ఏర్పాటు చేసిన అన్నప్రసాదానికి ముఖ్య అతిథులుగా మీనుగ వెంకటరమణ హాజరయ్యారు. అనంతరం పేదలకు, భక్తులకు, యాచకులకు, బాటసారులకు అన్నప్రసాదం వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు చేయడం ఎంతో మంచిదని అన్నప్రసాదం పౌష్టికాహారం అని రాగి సంగటి, శెనక్కాయల పచ్చడి గతంలో మన పెద్దవారు తినేవారని ఇలాంటి ఆహారం తింటే శరీరం ధృడంగా ఉంటుందని ప్రతి ఒక్కరు పాతకాలంలో తినే ఆహారపు అలవాట్లను అవలంబించుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట సర్పంచ్ ప్రతినిధి కత్తి నరసింహులు, శివాలయం ధర్మకర్త గుండ్రాతి మహేశ్వరయ్య, సీనియర్ జర్నలిస్టు ఎనమదల కిరణ్‌కుమార్, సూర్య విలేకరి ముస్తఫా, వంటమాస్టర్ గానుగ పెంట రమణ, పాల్గొన్నారు.

విశాలాంధ్ర అన్నమయ్య జిల్లా



తప్పులు లేని ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించాలి :ఇఆర్ఓ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండల వ్యాప్తంగా తప్పులు లేని ఓటర్ల జాబితా రూపకల్పనకు,ఓటర్ల జాబితా సవరణ పారదర్శకంగా నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి భాస్కర్ కోరారు.సోమవారం సాయంత్రం తాహశీల్దారు కార్యాలయంలో తాహశీల్దారు బి రామమోహన్ అధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషనర్ నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం నెల రోజుల పాటు ఓటు నమోదు, తొలగింపు, సవరణ కొనసాగుతుందన్నారు. 18 నుంచి 19 సంవత్సరాల లోపు యువ ఓటర్ల నమోదు పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.ఓటరు జాబితాలో తమ ఓటు ఉందో లేదో చూసుకుని ఓటు లేక పోతే వెంటనే నమోదు చేసుకోవాలన్నారు. ప్రతి పోలింగ్ బూత్ లో ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల మేరకు తొలగింపులు చేర్పులు ఉంటాయని స్పష్టం చేశారు.ఓటర్ల జాబితా సవరణలో పాల్గొంటున్న వాలంటీర్ల పై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో తాహశీల్దారు బి రామమోహన్, ఆర్ఐ.రాజశేఖర్, సీనియర్ అసిస్టెంట్ మల్లికార్జున రెడ్డి, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ శివనాగిరెడ్డి , వైసిపి నాయకులు పంజం సుకుమార్ రెడ్డి, సిహెచ్ రమేష్ బాబు, టిడిపి నాయకులు వెంకటేశ్వరరాజు, కొమ్మా శివ,వలిమి కుమార్,సాయి, జనసేన పార్టీ నాయకులు తాతంశెట్టి నాగేంద్ర, పగడాల వెంకటేష్, వరికూటి నాగరాజు, సిపిఐ దాసరి జయచంద్ర, సిపిఎం నాయకులు సిహెచ్ చంద్రశేఖర్, బిజెపి వాక్చర్ల సుబ్బారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయం ఎదుట పారిశుద్ధ్య కార్మికుల ధర్నా

విశాలాంధ్ర-మదనపల్లి రూరల్:అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శివర్రి సురేష్ కుమార్,మస్తాన్, దేవేంద్ర,సలీం భాష, మాట్లాడుతూ కార్మిక కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈనెల 9న దేశ వ్యాప్తంగా జాతీయ కార్మిక సంఘాలు తలపెట్టిన మహా పడావ్లో కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చి నిర్వహించారు. మదనపల్లి మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం లో కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కోట్లాది మంది కార్మికులు ఆగష్టు 9 వ తేదీన రోడ్ల మీదకు వచ్చి పోరాడాలన్నారు.పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను తుంగలోతొక్కి నాలుగు కోడ్ల రూపంలో కేంద్ర ప్రభుత్వం తీసుకు రావడం దుర్మార్గం అన్నారు. బీజేపీ చర్యలు అన్నీ కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేసేవిధంగా ఉందన్నారు. మతాల మధ్య ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టే ఆర్ఎస్ఎస్ విధానాలు అమలుచేసే బీజేపీ అధికారంలో ఉండే అర్హతలేదన్నారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నాగరాజు, వాసు వరప్రసాద్ పృథ్వీరాజ్,తిరుమలప్ప నరసింహులు, గంగులప్పా, లోకేష్, భాగ్యమ్మ, రత్నమ్మ, ఉమారాణి, గోపాల్, ఇంద్రాణి, ఓ నరసింహులు, శ్రీనివాసులు, రామచంద్ర, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

బి.పి.మండల్ కు నివాళులు అర్పించిన నాయకులు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:స్థానిక ఎమ్మార్వో కార్యాలయ ఆవరణలోని అంబేద్కర్ ఫ్లెక్సీ వద్ద బీసీ రిజర్వేషన్ల ప్రధాత బి.పి మండ ల్ కు బి.సి నాయకులు నివాళులు అర్పించారు.మండల్ దే సంద ర్భంగా వారు బీసీలందరికీ శుభాకాం క్షలు తెలియజేశారు.సందర్భంగా బి.సి చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షు డు బి.సి రమణ మాట్లాడుతూ దేశ చరిత్రలో చోటుచేసుకున్న అతిగొప్ప సంఘటనలలో దోపిడీవర్గాల చేతి లో తీరని అణిచివేతకు గురైన బీసీ లకు దేశవ్యాప్తంగా రిజర్వేషన్లు కల్పించిన ఆగస్టు 7 ఒకటని అన్నారు. ఏ.పీ వడ్డెర మేధావుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ జీవానందం మాట్లా డుతూ 1990 ఆగస్టు 7న అప్పటి ప్రధాని వీపీ సింగ్ మండల్ నివేదిక సిఫార్సు ల అమలును ప్రకటించారన్నారు.వ్యక్తిగత గౌరవం కులంతో ముడిపడి ఉన్న ఏకైక దేశం మనదేనని అన్నారని,వెనుకబడిన కులాలను పరిపాలనా యంత్రాం గంలో భాగస్వామ్యం చేయడంతో ఫలితముంటుందని భారతదేశ మంతా 27శాతం రిజర్వేషన్లు కల్పిస్తు న్నట్లు ఆయన ప్రకటించారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా వారు ప్రజా గాయకుడు గద్దర్‌కు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా బీసీ చైతన్య సమితి ఉపాధ్యక్షుడు ప్రసాద్ జిల్లా రజకసంఘం అధ్యక్షుడు రమేష్ రజకసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు పూజారి వెంకటసుబ్బయ్య జడపాల వెంకటరమణ పాల్గొన్నారు.

మందకృష్ణ మాదిగ కృషి ఫలితమే ఆరోగ్య శ్రీ పథకం

విశాలాంధ్ర -బి కొత్తకోట: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణ మాదిగ కృషివలనే ఆరోగ్య శ్రీ పథకం రూపాంతరం చెందిందని తంబళ్లపల్లి నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇంచార్జి దుమ్ము చిన్న అన్నారు అన్నమయ్య జిల్లా సోమవారం బి.కొత్త కోట కేంద్రంలో డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేకు కటింగ్ చేసారు ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని ఆరోగ్య శ్రీ పథకం రెండు తెలుగు రాష్ట్రాలలో మాత్రమే ఉందన్నారు. ఈ ఆరోగ్యశ్రీ ద్వారా పేద బడుగు బలహీన వర్గాలు గుండె జబ్బులు తదితర ఆరోగ్య సమస్యలు పొందవచ్చు అన్నారు. ఈ పథకం ఎమ్మార్పీఎస్ ఉద్యమవలనే జరిగిందని అప్పటి ముఖ్యమంత్రి స్పందించి ఈ పథకం ప్రవేశ పెట్టడం సంతోషకరమన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు భవాని వెంకటేష్, మండల కన్వీనర్ చౌడప్ప, కో కన్వీనర్ గట్టు రమణ,రమంజి ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ .రఘు, రాముడు,మరోవపల్లి శంకర, శ్యామ్,ముని,రాజు,అది, మనోహర్,కొనప్ప,వెంకటేష్‌లు పాల్గొన్నారు

నేటి నుంచి ఉప ఎన్నికల నామినేషన్ల స్వీకరణ:ఎంపిడిఓ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలంలోని గ్రామపంచాయతీలలోని వార్డులకు ఉప ఎన్నికల నామినేషన్ల నేటి నుంచి స్వీకరిస్తామని ఎంపిడిఓ సిహెచ్ నాగార్జున రావు సోమవారం పాత్రికేయులకు తెలిపారు.19 తేదీన ఉప ఎన్నికలు జరుగుతాయన్నారు. ఎంపిడిఓ కార్యాలయంలో నామినేషన్లు దాఖలు చేయాలన్నారు. కోడూరు మండలంలోని ఓబనపల్లి గ్రామపంచాయతీలో 4 వార్డుకు, బొజ్జావారిపల్లి పంచాయితీలో 3 వార్డుకు, శెట్టిగుంట గ్రామ పంచాయతీలో 13 వార్డుకు, పుల్లంపేట మండలంలోని వత్తలూరు పంచాయితీలో 7 వార్డుకు, అప్పయ్య రాజుపేట లో 5 వార్డుకు, పుత్తనవారిపల్లి లో 1 వార్డుకు, రంగంపల్లి లో 8 వార్డుకు, కోనయ్యగారిపల్లిలో 6 వార్డుకు, ఓబులవారిపల్లి మండలంలోని బోటుమీదపల్లి లో 3 వార్డుకు, రాళ్లచెరువుపల్లి లో 8 వార్డుకు,బిపి రాచపల్లి లో 8 వార్డుకు, పెనగలూరు మండలంలో ఎన్ఆర్‌పురంలో3 వార్డుకు ఉప ఎన్నికలు జరగనున్నా యన్నారు. ఈ నెల 8 తేది నుంచి 10 తేది లోపు నామినేషన్ దాఖలు చేయాలన్నారు. 11 తేది నామినేషన్ల పరిశీలన,12 న అభ్యంతరాలు స్వీకరణ, 14 తేది నామినేషన్ల ఉపసంహరణ, అదే రోజు సాయంత్రం 3 గంటల అనంతరం పోటీలో నిలిచిన అభ్యర్థుల జాబితాను విడుదల చేస్తామన్నారు. 19 తేది ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహిస్తామన్నారు. అదే రోజు మధ్యాహ్నం 2 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభించి సాయంత్రం లోపుఫలితాలుప్రకటిస్తామన్నారు.ప్రశాంతఎన్నికలనిర్వహణకుఅన్నిరాజకీయపార్టీలనాయకులు సహకరించాలన్నారు.

రాష్ట్రంలో ఇసుక దోపిడీని అరికట్టాలి:బత్యాల

విశాలాంధ్ర -రాజంపేట: సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ఇసుక దోపిడిని నిలువరించాలని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి బత్యాల చెంగల్ రాయుడు డిమాండ్ చేశారు. సోమవారం టిడిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బత్యాల జంగల్ రాయుడు మాట్లాడుతూ ప్రకృతి ప్రసాదించిన ఇసుకను విచ్చలవిడిగా తవ్వడం వలన నదులలో నీటిని ఒడిసి పట్టే ఇసుక శాతం తగ్గడం వలన తీవ్రమైన నీటి ఎద్దడి ఏర్పడే ప్రమాదం ఉందని అన్నారు. ఇసుక తవ్వకాలు నిలిపివేయాలని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆదేశించినా రాజంపేట నియోజకవర్గంలో ఇసుక మాఫియా యధావిధిగా కొనసాగుతోందని ఆరోపించారు. ఇసుక అక్రమార్కులు బాలరాజు పల్లె పాయింట్ నుంచి బెంగుళూరు, మందరం నుంచి చెన్నై, టంగుటూరు ఇసుక రీచ్ నుంచి హైదరాబాదుకు ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని తెలిపారు. అనుమతులకు మించి ఎక్కువ లోతు తీస్తున్నారన్న కారణంగా గతంలో కూడా బాలరాజు పల్లి లో నిరసన తెలిపి అడ్డుకోవడం జరిగిందని అన్నారు. జంగాలపల్లిలో 2000 మందితో ధర్నా చేయడంతో లోడు దించి ఖాళీ వాహనాలు వెనుదిరిగాయని అన్నారు. చర్యలు చేపట్టాల్సిన విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు కాసులకు కక్కుర్తి పడి చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని, ఇసుక దోపిడీ పట్ల జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. వారం లోపు ఇసుక తవ్వకాలు పట్ల చర్యలు చేపట్టకపోతే వచ్చే సోమవారం ఇసుక రీచ్ ల వద్ద ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ చెన్నూరు సుధాకర్, అద్దేపల్లి ప్రతాప్ రాజు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మందా శ్రీనివాసులు, టీడీపీ మండల అధ్యక్షులు గన్నే సుబ్బ నరసయ్య నాయుడు, బాసినేని వెంకటేశ్వర్లు నాయుడు, డి ఆర్ ఎల్ మణి, కొల్లి రెడ్డెయ్య నాయుడు, జడ శివ, భువనగిరి పల్లె తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

మిషన్ ఇంద్రధనస్సు ద్వారా వంద శాతం టీకాలు వేయించాలి

- ప్రతి చిన్నారికి వ్యాధి నిరోధక టీకాలు వేయండి: కలెక్టర్ గిరీషా

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:వ్యాధి నిరోధక టీకాలు వేసుకోని పిల్లలకు మిషన్ ఇంద్రధనస్సు ద్వారా వంద శాతం టీకాలు వేయించాలని జిల్లా కలెక్టర్ గిరీషా డీఎంహెచ్ఓ, వైద్య సిబ్బందికి ఆదేశించారు. సోమవారం అన్నమయ్య జిల్లా కేంద్రం, రాయచోటి స్పందన హాల్లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో 'మిషన్ ఇంద్రధనస్సు, నులిపురుగుల వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్, జేసీలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి చిన్నారికి వ్యాధి నిరోధక టీకాలు వేయడమే లక్ష్యంగా మిషన్ ఇంద్రధనుస్సు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమం ఈ నెల 7 నుంచి 12వ తేదీ వరకూ నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో రెండు సంవత్సరాల లోపు 1571 మంది చిన్నారులు, రెండు నుంచి ఐదు సంవత్సరాలలోపు 1128 మంది చిన్నారులు, గర్భిణీలు 590, మొత్తం జిల్లా వ్యాప్తంగా 3289 మందికి వ్యాధి నిరోధక టీకాలు వేయాలని వైద్య సిబ్బందికి ఆదేశించారు. ఈ టీకాలు వేయించడం ద్వారా పిల్లలో వ్యాధి నిరోధక వ్యవస్థ పెరిగి రోగంతో పోరాడే శక్తి వస్తుందన్నారు. తద్వారా శిశు మరణాలను నిరోధించవచ్చునని తెలిపారు. ఈ సంవత్సరం చివరికి మీజిల్స్-రూబెల్లా నిర్మూలనకు లక్ష్యాల ఏర్పాటులో భాగంగా మిషన్ ఇంద్ర ధనుస్సు కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.

4.90 లక్షల ఆల్‌బెండాజోల్ మాత్రలు:

ఈ నెల 10ననులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లోని విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు (ఆల్‌బెండాజోల్) మింగించాలని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ తెలిపారు. జిల్లాలో 19 ఏళ్లలోపు ఉన్న పిల్లలకు మాత్రలు వేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. జిల్లా మొత్తం 4,00,234 మందికి వేయాలనేది లక్ష్యం కాగా, 4.90 లక్షల మాత్రలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ ఓ డాక్టర్ కొండయ్య, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి జయరాజ్, డి ఆర్ డిఏ పిడి సత్యనారాయణ, డిఐఓ డాక్టర్ ఉషశ్రీ, ఆర్ బిఎస్ కే డీస్ట్రిక్ పిఓ డాక్టర్ శేషగిరి బాబు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆమడ దూరంలో దళిత యానాది కాలనీలు

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి తోపు కృష్ణప్ప

విశాలాంధ్ర-రైల్వేకోడూరు : అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ దళితులు, గిరిజనులు, యానాదులు, అరుంధతి వాడలు వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నారు. ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన పేద ప్రజలు దేశానికి స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్నా నేటికీ కూడా దళితులు గిరిజనులు యానాదులు అరుంధతిలకు ఒక్క సెంటు భూమి కూడా ఈ ప్రభుత్వం పంచలేదని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి తోపు కృష్ణప్ప ఆరోపించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికైనా ఎనిమిదో విడత భూ పంపిణీలో దళితులకు గిరిజనులకు యానాదులకు లంబాడీలకు గిరి పుత్రులకు ప్రభుత్వ మిగులు భూములు అసైన్డ్ భూములు ఎనిమిదో విడత భూ పంపిణీలో అసైన్మెంట్ కమిటీ ద్వారా పంపిణీ చేయాలన్నారు. అన్నమయ్య జిల్లా అధ్యక్షులు పండుగోల మణిలు మాట్లాడుతూ కోడూరు మండలం నారాయణ రాజు పోడులో ఉన్నటువంటి ఎస్టీ యానాదులకు ఇండ్లు లేక కనీస మౌలిక సదుపాయాలు లేక రోడ్లు లేక ప్రభుత్వ భూములు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వీరి సమస్యలు రెవెన్యూ యంత్రం గాని ప్రభుత్వాన్ని పట్టినట్టు వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. కోడూరు నియోజకవర్గంలో ప్రైవేట్ కంపెనీలు బడా రాజకీయ నాయకులు కబాందస్తాలలో వేలాది ఎకరాలు మగ్గిపోతు న్నాయని అర్హత కలిగినటువంటి వ్యవసాయ కూలీలకు దళితులకు గిరిజనులకు యానాదులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భూ పోరాటాలు చేపట్టి ఎర్రజెండాలు పాతి పేదలకు తామే భూములు పంచుతామని గతంలో కోడూరు నియోజకవర్గంలో బంజరు భూములు వేలాది ఎకరాల్లో భూ పోరాటాలు చేసి పేదలకు పంచిన చరిత్ర వ్యవసాయ కార్మిక సంఘానికి కలదనివారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణ రాజు పోడు కమిటీ నాయకులు కడప సుబ్బరాయుడు, ఎస్.జంగయ్య, లక్ష్మయ్య, గంగమ్మ, సుభాషిణి, ఈశ్వరమ్మ, గంగాదేవి, సునీత, చిన్నక్క, నరసింహులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు నారాయణరాజు పోడు గ్రామ శాఖ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఓ.లక్ష్మయ్య, ఉపాధ్యక్షులుగా ఎస్.చంగయ్య, వి.గంగమ్మ, వెలుగు సుభాషిణి, కార్యదర్శిగా కడప సుబ్బరాయుడు, సహాయ కార్యదర్శులుగా ఉమ్మడి నరసింహులు, సొంటి ఈశ్వరమ్మ, నగిరి గంగాదేవి, కోశాధికారిగా వెలుగు సునీత వీరితో పాటు 16 మందిని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

వైసిపి అరాచక పాలనకు అంతిమ ఘడియలు దగ్గరపడ్డాయి

రాష్ట్ర భవిష్యత్తుకు చంద్రబాబు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-గాలివీడు:రాష్ట్రంలో అరాచక పాలన అందిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని, జనం బాగుండాలంటే జగన్ ను త్వరలో జరిగే ఎన్నికలలో ఇంటికి సాగనంపాలని తద్వారా తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని మాజీ ఎమ్మెల్యే రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన సోమవారం మండలంలోని అరవీడు పంచాయతీలో రాష్ట్ర భవిష్యత్తుకు చంద్రబాబు గ్యారెంటీ ఇదేమి కర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికలలో ఒక ఛాన్స్ అంటూ ప్రజలకు మాయ మాటలు చెప్పి జగన్ ఎన్నికలలో గెలుపొందారని ఈ నాలుగు సంవత్సరాలలో జగన్ చేసిన అరాచకం ప్రజలకు అర్థం అయిపోయిందని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ప్రజలు వైసీపీని సాగనంపడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తుందని పేర్కొన్నారు.గత టిడిపి హయాంలో రైతాంగానికి వారి సంక్షేమానికి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందని కొనియాడారు. వృద్ధులకు రెండు వందల నుంచి రెండువేల కు పింఛను పెంచిన ఘనత చంద్రబాబుదేనని కొనియాడారు. మైనార్టీలకు ఎనుగుబడిన వర్గాల వారికి ఎస్సీలకు ఎస్టీలకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారి అభ్యున్నతికి కృషి చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటరీ టిడిపి ఉపాధ్యక్షుడు మందపాటి రవీంద్రబాబు, మాజీ ఎంపీపీ వెంకట నారాయణ రెడ్డి, మాజీ సర్పంచులు ప్రభాకర్ నాయుడు ,చిన్నపరెడ్డి, మహమ్మద్ రియాజ్, గీదర ఈశ్వర్ రెడ్డి,మాజీ వర్ఫ్ బోర్డ్ మెంబర్ మహబూబ్ బాషా, టిడిపి నాయకులు సురేష్ బాబు, కృష్ణారెడ్డి ,నాగేంద్ర, భాస్కర్ రెడ్డి , చెన్న కృష్ణారెడ్డి, శంకర, ఆనందబాబు, రెడ్డప్ప, సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన సేవలు అందించాలి

మాజీ జెడ్పీటిసి యర్రపురెడ్డి జయమ్మ

విశాలాంధ్ర-సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె మెరుగైన వైద్య సేవలు అందించాలని మాజీ జెడ్పీటిసి యర్రపురెడ్డి జయమ్మ తెలిపారు. సోమవారం సుండుపల్లె మండల కేంద్రంలోని రాయచోటి రహదారిలో నూతనంగా ఏర్పాటు చేసిన సిరి ప్రథమ చికిత్స కేంద్రాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు మాజీ జడ్పీటిసి సభ్యులు యర్రపరెడ్డి జయమ్మ ప్రారంభించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రథమ చికిత్స నిమిత్తం ఆసుపత్రికి వచ్చే వారికి సేవలు అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శైలజమ్మ, మండల ఏపీయూడబ్ల్యూజే నాయకులు పల్లం చందు, తిరుపాల్ నాయక్, అరుణ్ కుమార్, భగీరథ రెడ్డి, వ్యాయామ అధ్యాపకులు నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

ప్రజా కవి గద్దర్ పార్థివదేహం వద్ద నివాళులు

విశాలాంధ్ర-పీలేరు:- ప్రజా కవి గద్దర్ పార్థివదేహం వద్ద వీసీకే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిటిఎం శివప్రసాద్,రాష్ట్ర నాయకులు పాలకుంట శ్రీనివాసులు నివాళులుఅర్పించారు.. ఈ సందర్భంగా వారు తెలంగాణ రాష్ట్రము హైదరాబాద్ ఎల్బీనగర్ గ్రౌండ్ నందు ప్రజాయుద్ధనౌక గద్దరన్న పార్థివదేహం వద్ద వీసీకే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిటిఎం శివప్రసాద్ తో కలిసి నివాళులు అర్పిస్తున్నమని విశాలాంధ్ర కు చరవాణి ద్వారా తెలిపారు. ఆయన సాధన కొరకు వీసీకే పార్టీ శ్రేణులు నిరంతరం కృషి చేస్తారని వీరు తెలిపారు. వీరి వెంటమురగేషన్ ప్రభు' ముత్యాల మోహన్' మలారి గిరిబాబు' సూరి' తలారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ తీర్థం పుచ్చుకున్న నారేం కిషోర్

విశాలాంధ్ర-పీలేరు: వాల్మీకిపురం మండలం తాటిగుంటపల్లె గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు నారెం కిషోర్ కుమార్ రెడ్డి సోమవారం వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. గండబోయినపల్లెలో ఏపీఎండిసి డైరెక్టర్ హరీష్ రెడ్డి ఆయనకు వైసీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దండు జగన్మోహన్ రెడ్డి, రెడ్డప్పరెడ్డి, ద్వారకనాథ్ రెడ్డి , ఎం.ఆర్.జి. రెడ్డి, శీనా, మల్లికార్జున రెడ్డి,ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

మలుపులు తిరుగుతున్న అధ్యాపకురాలి హత్య కేసు

విశాలాంధ్ర మదనపల్లి: అన్నమయ్య జిల్లా మదనపల్లిలో తీవ్ర సంచలనం సృష్టించిన ప్రైయి వేటు జూనియర్ కళాశాల మహిళా అధ్యాపకురాలు రుక్సానా హత్య కేసు మలుపు తిరుగుతోంది. ఒకసారి నా హత్య కేసులో సోమవారం నాటికి మొత్తం ఏడు మందిని అరెస్టు చేశామని సోమవారం జరిగిన మీడియా సమావేశంలో డిఎస్పీ కేశప్ప, సీఐ మురళి కృష్ణ తెలిపారు. అరెస్టు వివరాలు... మదనపల్లి సంఘం ఫంక్షన్ హాలు సమీపంలోని ప్రశాంత్ నగర్లో ఈ నెల 3 సాయంత్రం స్థానిక వైయస్సార్ కాలనీకి చెందిన ఖదీర్ అహ్మద్ భార్య మహిళ అధ్యాపకురాలు రుక్సానా (30) దారుణ హత్యకు గురైన విషయం పాఠకులకు తెలిసిందే అన్నారు. రుక్సానాను ప్రత్యర్థులు పథకం ప్రకారం వెంటాడి ఆపై ఒంటరిగా బైకులో వెళుతుండటం చూసి అడ్డగించి కళ్ళల్లో కారం చల్లి పట్టపగలే అతి కిరాతకంగా నరికి చంపారని తెలిపారు. కాగా అప్పట్లో ఈ హత్య తీవ్ర సంచలనం రేకెత్తించింది. జిల్లా ఎస్పీ గంగాధర రావే నేరుగా మదనపల్లికి చేరుకుని దగ్గరుండి కేసును క్షేదించేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు. ఈ హత్య కేసును సవాలుగా తీసుకున్న టూ టౌన్ పోలీసులు డిఎస్పీ కేశప్ప నేతృత్వంలో హత్య జరిగిన గంటల వ్యవధిలోని ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని, కేసు నమోదు అనంతరం తమదైన స్టైల్ లో వివిధ కోణాల్లో లోతుగా విచారణ చేపట్టారు. తీగ లాగితే డొంక కదిలినట్లు పట్టుబడిన నిందితులు ఇచ్చిన సమాచారంతో సీఐ మురళీకృష్ణ ఈ హత్య వెనక ఎవరెవరి హస్తముందో పట్టుబడిన నిందితుల ఇచ్చిన సమాచారంతో మరో పదిహేను మందిపై కేసు నమోదు చేశారు. పోలీసుల నిర్లక్ష్యం వల్ల తమ బిడ్డ ప్రాణాలను అన్యాయంగా తీసేసారని మృతురాలి తల్లిదండ్రుల ఆరోపించడంతో పోలీసులు ఆ మచ్చని తుడిపేసుకోవడానికి నిక్కచ్చిగా వ్యవహరిస్తున్నారు. ఎఫ్ఐఆర్ లో ఉన్న పేర్ల ప్రకారం షేక్ ప్యారేజాన్, షేక్ సులేమాన్, షేక్ దాదా పీర్, షేక్ ఆయాజ్, ఫారూఖ్ అలీ, ఇస్మాయిల్, జాఫర్, గౌస్ పీర్, అహమ్మద్, మౌలా, దావూద్, ఇర్షాద్ బేగం ఫ్యామిలీ లో మరికొందరు ఉన్నారు. ఇందులో ఇప్పటికే సులేమాన్, ప్యారేజాన్, అహమ్మద్ అనే ముగ్గురి నిందితులను పోలీసులు హత్య జరిగిన మరసటిరోజే అరెస్టుచేసి రిమాండ్ కు తరలించారు. ఈ హత్యలో సుమారు పదిహేను మంది హస్తం ఉన్నట్లు అనుమానించిన పోలీసులు హత్యకు గురైన రుక్సానా భర్త ఖదీర్ అహ్మద్ ను అనిమానించి విచారణ అనంతరం ఖదీర్ అహ్మద్, బెంగళూరు బస్టాండ్ లో ఉంటున్న ఆయాజ్ అహ్మద్, కేవలం వీధికి చెందిన దాదా పీర్, శేష మహల్ ఏరియాలో ఉంటున్న జాఫర్ భాషా లను సోమవారం అరెస్టు చేశారు. కాగా పరారీలో వున్న ఖదీర్ అహ్మద్ రెండవ భార్య ఆయాష ను కూడా త్వరలోనే అరెస్టు చేస్తామని తెలిపారు. ఇందులో ఎవరి హస్తం ఉన్నా ఉపేక్షించేది లేదని అందరినీ అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తామని పోలీసులు మొదటి నుంచే చెబుతున్నట్లే కేసులో వున్న 15 మందినీ అరెస్టు చేయనున్నారు.

చింతకాయ పల్లిలో భవిష్యత్తు గ్యారెంటీ

విశాలాంధ్ర-నందలూరు :: మండలంలోని చింతకాయలపల్లిలో టిడిపి నాయకులు సోమవారం భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు జంగం శెట్టి సుబ్బయ్య, బీసీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి చుక్క యానాదిలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల భవిష్యత్తు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబుతోనే ఉంటుందన్నారు గడిచిన నాలుగున్నర సంవత్సరకాలంలో వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందన్నారు విద్యార్థులు, యువకులు, కార్మికులు, కర్షకులు, మహిళలు అందరూ ఇబ్బంది పడ్డారన్నారు. 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించుకొని రాష్ట్ర అభివృద్ధికి రాజంపేట నియోజకవర్గ అభివృద్ధికి భాగస్వామ్యం అవుతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బోనబోయిన నరసయ్య, మండల ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి సుబ్బరాయుడు, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జ్యోతి శివ, నాయకులు కొండయ్య, ప్రసాద్, రమణయ్య, నరసయ్య, శ్రీనివాసులు, రాము యాదవ్, రామయ్య, తిరుపలయ్య, సుధాకర్, చంద్ర భాస్కర్ శేఖర్, నాగేశ్వర్ నాయుడు, హరి, కృష్ణయ్య, వెంకటసుబ్బయ్య, నాగూర్ వెంకటయ్య, నాగి వెంకటసుబ్బయ్య, నాగి వెంకటరమణ, జి.శివ తదితరులు పాల్గొన్నారు.

గద్దర్ కి ఘన నివాళులు

విశాలాంధ్ర-మదనపల్లె : అమరుడైన గద్దర్‌కి బహుజన్ సమాజ్ పార్టీ మదనపల్లి కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బిఎస్పీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ మాట్లాడుతూ గద్దర్ తన పాటతో కోట్ల మందిని ఉద్యమాల వైపు నడిపించి అనేక పోరాటాల్లో తన పాటనే ఆయుధంగా మార్చి కోట్ల మంది హృదయాల్లో నిలిచిపోయాడని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించడమే కాకుండా తన కుటుంబానికి బీఎస్పీ మదనపల్లి తరఫున ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నామని. రాబోయే 10 దినాలలో మదనపల్లి పట్టణంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు మరియు కుల సంఘాలతో ప్రజాసంఘాలతో కలిసి గద్దర్ సంతాప సభ ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి నాయకులు శ్యాంసుందర్ రమణ మహేష్ గంగాధర్ ప్రశాంత్ పెద్దోడు ఆనంద్ మాసువల్లి తదితరులు పాల్గొన్నారు.

చేనేత వృత్తులను ప్రోత్సహిద్దాం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: చేనేత కార్మికులు తయారుచేసిన దుస్తులను ధరించి చేనేత వృత్తులను కార్మికులను ప్రోత్సహిద్దాం అని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్ తెలిపారు .సోమవారం ఆదర్శ పాఠశాలలో జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, వక్తృత్వ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాచీన కాలం నుండి చేనేత కార్మికులు తయారుచేసిన బట్టలను వాడడం వలన చేనేత కార్మికులను ప్రోత్సహించిన వారిమవుతామన్నారు. ప్రభుత్వాలు చేనేత వృత్తులు కాలగర్భంలో కలిసిపోకుండా వారిని ప్రోత్సహిస్తూ సదుపాయాలు కల్పిస్తుందని నేతన్నలు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదల గుండె చప్పుడు గద్దర్

విశాలాంధ్ర-పీలేరు:- జననాట్యమండలి వ్యవస్థాపకుడు, ప్రజాకవి గద్దర్ పేదల గుండె చప్పుడు అని రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు శివయ్య , రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు వెంకటస్వామి అన్నారు.సోమవారం స్థానిక అంబేద్కర్ బాలికల గురుకుల విద్యాలయంలో ప్రజా కవి గద్దర్ ఆకస్మిక మరణం పట్ల నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గద్దర్ ఆశయ సాధన కోసం విద్యార్థులు, యువత , మేధావి వర్గం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల యువజన సంఘ అధ్యక్షుడు హరికృష్ణ, మండల కార్యదర్శి మధుసూదన్, విద్యార్థి విభాగం అధ్యక్షుడు ప్రభాస్, అజయ్,మైనారిటీ నాయకుడు నందమూరి బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రచందనం దుంగలు స్వాధీనం: ఇద్దరు కూలీలు అరెస్ట్

విశాలాంధ్ర -రాజంపేట: మండల కేంద్రంలోని రోళ్ళ మడుగు బీటు ఎస్ఆర్‌పాలెం సెక్షన్ పరిధి అటవీ ప్రాంతంలో సోమవారం అక్రమంగా తరలిస్తున్న 40 ఎర్రచందనం దుంగలను ఇద్దరు తమిళ కూలీలను అరెస్ట్ అరెస్ట్ చేయడం జరిగిందని జిల్లా ఆర్టీసీ శాఖ అధికారి వివేక్ మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టుబడిన ఎర్రచందనం దుంగల విలువ బహిరంగ మార్కెట్లో 20 లక్షల వరకు ఉంటుందని అంచనా వేశారు. ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడితే ఎంతటి వారినైనా సహించేది లేదన్నారు. ఈ సమావేశంలో రేంజర్ నారాయణ, ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా గాయకుడు గద్దర్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర-పీలేరు : నారమాకుల మిట్ట తిమ్మాపురం గ్రామంలో గద్దర్ మృతికి సంతాప సూచికంగా ఈ రోజు పీలేరు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టీ ఎల్ వెంకటేష్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలేసి కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గద్దర్ గారు ప్రజా విప్లవ సాహిత్యంతో ఎంతోమందినీ చైతన్యవంతులు చేసి పీడిత వర్గాల ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తూ తన పాట ద్వారా వారిని మేల్కొలిపారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని నాయకులు టీ వీ రమణ ,పల్లవి మహిళా నాయకులు టి బేబీ గాయత్రి రెడ్డప్ప, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ ను కలిసిన పగడాల బ్రదర్స్

విశాలాంధ్ర- రైల్వేకోడూరు : జనసేన పార్టీ వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు కొణిజేటి పవన్ కళ్యాణ్ ను రైల్వేకోడూరు జనసేనపార్టీ సీనియర్ నాయకులు పగడాల బ్రదర్స్ వెంకటేష్, చంద్రశేఖర్‌లు కలిశారు. రైల్వేకోడూరు నియోజకవర్గ రాజకీయాల గురించి పవన్ కళ్యాణ్ కు వివరించారు. 2024 ఎన్నికల లో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు బంధువులు స్నేహితులు అందరం కలిసి సమన్వయంతో పనిచేసి జనసేన పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో విజయం సాధిస్తామన్నారు. జనసేనపార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర వ్యూహాత్మకంగా వ్యవహరించి పార్టీ బలోపేతానికి ఆవిరామంగా కృషి చేస్తున్నారన్నారు. ఇప్పటికే చాలామందిని జనసేన పార్టీలో చేరిపించడం జరిగిందన్నారు. పవన్ కళ్యాణ్ ప్రకటించన అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. వైనాట్ రైల్వేకోడూరు, జనసేన పార్టీలో చేరడానికి ఇంకా చాలా మంది క్యూలో ఉన్నారన్నారు.జనసేనపార్టీకీ తిరుగులేదన్నారు.

గిరిజనుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమిస్తాం

- గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుక్కే విశ్వనాథ్ నాయక్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లాలోని చిట్వేలు మండలం చర్లపల్లి గ్రామం యానాది కాలనీ, కేవీ పల్లి మండలం మఠంపల్లి గ్రామ పంచాయతీ కలికిరి వానులపల్లి ల సమస్యల పట్ల సోమవారం కలెక్టర్‌కి వినతి పత్రం సమర్పించినట్లు ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఒకే విశ్వనాథ్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా. వీరు మాట్లాడుతూ.. చర్లపల్లి గిరిజనులు దాదాపు 20 సంవత్సరాల నుండి వర్షాధార పంటలతో జీవితాలను నమ్ముకుని జీవనం సాగిస్తున్న గిరిజన బిడ్డలు.. వేరుశనగ కందులు మినుములు ఉలవలు వివిధ పంటలు వేసుకుని జీవనం సాగిస్తున్న నేపథ్యంలో.. ఇటీవల కాలంలో గిరిజనులు మామిడి మొక్కలు వారి పొలంలో నాటుకున్నారు అయితే స్పందించిన రెవెన్యూ ఫారెస్ట్ అధికారులు వెన్ను వెంటనే వారికి ఎటువంటి సమాచారం ఇవ్వకుండా దౌర్జన్యంగా మామిడి మొక్కలు పెరికి వేయడం దౌర్భాగ్యం అని అటవీ హక్కుల చట్ట ప్రకారం గిరిజనులు సాగు చేసుకుంటున్నా భూములకు రాజ్యాంగబద్ధంగా పట్టాలు కల్పించవలసినటువంటి అధికారులే దౌర్జన్యం చేయడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రాష్ట్రంలో గిరిజనులు బ్రతకడానికి అవకాశం లేదా అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వారి సాగులో ఉన్నటువంటి భూములకు పట్టాలు కల్పించాలని అలాకానిపక్షంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. అందులో భాగంగానే కె.వి పల్లె మండలం మఠంపల్లి గ్రామపంచాయతీ కలికిరి వాండ్ల పల్లెలో నివాసం ఉన్న గిరిజన బిడ్డలు దాదాపు 20 సంవత్సరాలుగా ప్లాస్టిక్ పట్టణ తో పూరిగుడిసెలు వేసుకొని బిక్కుబిక్కు మన జీవనం సాగిస్తున్న గిరిజన బిడ్డల పైన పాలకులకు అధికారులకు ఏమాత్రం వారి పైన కనికరం లేదని 75 సంవత్సరాల స్వతంత్ర భారతావనిలో ఇప్పటికీ సొంతింటి కల నెరవేర్చుకోలేని దౌర్భాగ్య స్థితిలో గిరిజనులు ఉన్నారని.. జగనన్న కాలనీలో పేరిట ఉన్నవారికి దోచుపెడుతున్నారని పేదవారికి సహాయం చేయడం లేదని తెలిపారు. రెవెన్యూ వారు చూపించిన స్థలంలో గిరిజనులు గుడిసెలు వేసుకొని ఉంటే దౌర్జన్యంగా అగ్రకులాల వారు వాటిని తొలగించి బెదిరింపులకు పాల్పడడం దౌర్భాగ్యం అని అలా ప్రవర్తించిన వారిపైన చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కలికిరి వాండ్ల పల్లె గిరిజనులకు పక్కా గృహాలు నిర్మించి న్యాయం చేయకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి ఎల్ వెంకటేష్ గిరిజనులు పాల్గొన్నారు.

జిల్లా కార్యాలయంలో స్పందన



విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నందు స్పందన (గ్రీవెన్స్ డే) కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా ఎస్పీ ఆర్.గంగాధర రావు నిర్వహించారు. స్పందన కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించి, ఫిర్యాదు దారులకు సత్వర న్యాయం చేకుర్చాలని అన్నమయ్య జిల్లా ఎస్పీ సూచించారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ నిర్వహించిన స్పందనకు "71" ఫిర్యాదులు అందినవి. 'స్పందన' కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులపై సకాలంలో స్పందించి చట్ట ప్రకారం పరిష్కారం చూపాలని ఆయా అర్జీలకు ప్రాధాన్యత ఇచ్చి నిర్ణీత సమయంలోగా విచారించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని జిల్లా ఎస్పీ జిల్లా పోలీసు అధికారులును ఆదేశించారు. ఎస్పీ సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు వారి సమస్యలను స్వయంగా జిల్లా ఎస్పీకి విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలు పరిష్కరించేందుకు నిర్వహించిన 'స్పందన' కార్యక్రమంలో "71" మంది ఫిర్యాదిదారులు తమ తమ అభ్యర్థనలను వ్రాత పూర్వకంగా విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ ఫిర్యాదు దారులతో ముఖాముఖి మాట్లాడి , వీడియో కాన్ఫరెన్స్ మరియు టెలి కాన్ఫరెన్స్ లో వారి సమస్యలును అడిగి తెలుసుకుని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి, బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని భరోసా ఇచ్చారు. 'స్పందన' కార్యక్రమంలో వచ్చిన పిర్యాదులుపై సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవలసిందిగా, ఫిర్యాది దారులకు చట్ట పరిధిలో సత్వర న్యాయం అందించవలసిందిగా, తీసుకున్న చర్యల నివేదికను ఎప్పటికప్పుడు పోలీసు ప్రధాన కార్యాలయానికి అందించవలసిందిగా జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు.

దళితులకు నష్టం కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: దళితుల బోరుబావికి అతి సమీపంలో బోరు వేసి, దళితులకు నష్టం కలిగించే విధంగా వ్యవహరిస్తున్న రమేష్ నాయుడు పై చర్యలు తీసుకుని దళితులకు న్యాయం చేయాలని దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో బాధిత దళితులతో కలిసి చిన్నమండెం మండల తహసిల్దార్ శ్రీరాములు నాయక్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మండెం సుధీర్ కుమార్ మాట్లాడుతూ, బోనమల ఎస్సీ మాదిగ పల్లెకు చెందిన వండాడి రెడ్డి శేఖర్, వండాడి రెడ్డి భాస్కర్, రెడ్డి సుధాకర్లకు సర్వేనెంబర్ 265 నందు సుమారు 10 ఎకరాల వ్యవసాయ భూమిని కలిగి ఉన్నారని తెలిపారు. ఈ భూమిలో సుమారు 20 సంవత్సరాల క్రితమే దళితులు బోరుబావిని తవ్వుకొని వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. అయితే పది సంవత్సరాల క్రితం దళితుల భూమి పక్కనే భూమి కలిగి ఉన్నటువంటి ఎల్లుట్ల రమేష్ నాయుడు 10 సంవత్సరాల క్రితం వారికున్నటువంటి ఐదు ఎకరాల పొలంలో బోరుబావిని త్రవ్వడం కారణంగా, ఈ బోరు బావి దళితుల వ్యవసాయ బావికి దగ్గరగా ఉన్న కారణంగా, బావి పూర్తిగా ఎండిపోవడం కూడా జరిగిందని తెలిపారు. దళితులు బావి ఎండిపోయినప్పటికీ ఏమి చేయలేకపోయారన్న కారణంతోటి నేడు మళ్ళీ దళితుల బోరు బావికి అతి సమీపంలో బోరుబావిని త్రవ్వడం చేస్తున్నారని దీని కారణంగా దళితుల బోరుబావి కూడా ఎండిపోయి తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉన్నందువలన దళితులు బోరుబావిని వేయనీయకుండా అడ్డుకోవడం జరిగిందని అన్నారు. దీంతో అగ్రకులానికి చెందిన రమేష్ నాయుడు తన బంధువులైన శివప్ప నాయుడు, మల్లికార్జున నాయుడు, కిరణ్ కుమార్ నాయుడు, మురళి నాయుడు, గౌరీ నాయుడు, శ్రీనివాసుల నాయుడు, నాగేంద్ర నాయుడు వెంకటాద్రి నాయుడు తదితరులను కలుపుకొని దళితులు భూమి వద్దకు వెళుచుండిన బండ్లబాటకు అడ్డంగా ముళ్లకంచెను వేయడం జరిగిందని తెలిపారు. దళితులు భయపడి వారిని ఎదిరించలేక మా సంఘాన్ని ఆశ్రయించడంతో మా సంఘం ద్వారా తహసిల్దార్ కు బాధిత దళిత కుటుంబ సభ్యులతో కలిసి ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. తహసిల్దార్ వెంటనే స్పందించి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, వోల్టా చట్టానికి భిన్నంగా, దళితులకు నష్టం కలిగించే విధంగా బోరుబావిని తవ్వుతున్న ఎల్లుట్ల రమేష్ నాయుడు పై చర్యలు తీసుకుని బాధిత దళిత కుటుంబానికి పై తెలిపిన అగ్రవర్ణాల నుండి రక్షణ కల్పించి బోరుబావిని తవ్వకుండా నిలుపుదల చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు పందరయ్య, నాయకులు పెద్ద గంగులయ్య, శ్రీనివాసులు, బాధిత దళిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జరిగిన తొమ్మిదవ జాతీయ చేనేత దినోత్సవం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో ప్రభుత్వ జూనియ ర్ కళాశాల నందు సోమవారం ఉదయం తొమ్మిది గంటల 30 నిమిషాలకు చేనేత కార్మికుల ఆధ్వర్యంలో 9వ జాతీయ చేనేత దినోత్సవం సోమవారం ఘనంగా జరిగింది .ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి నేతాజీ సర్కిల్ మీదుగా బస్టాండ్ వద్దకు ర్యాలీగా వెళ్లి ఎన్జీవో హోం నందు ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు చేనేత కార్మికులు సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని రాష్ట బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు విజయ భాస్కర్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేకంగా చేనేత కార్మికులకు ప్రతి ఏడాదికి 24 వేల రూపాయలు ఒక్కొక్కరికి ఇచ్చి ప్రతి పేద కుటుంబాన్ని ఆదుకుంటున్నాడని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేనేతుల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టుకున్నట్లు విజయ భాస్కర్ తెలిపారు వైసీపీ ప్రభుత్వం లోనే పేదలకు అనేక పథకాలు ప్రవేశపెట్టి బీసీలకు న్యాయం చేసిన ఘనత వైసిపి ప్రభుత్వందే అని ఆయన అన్నారు .వైసిపి ప్రభుత్వం లో అనేక సంక్షేమ పథకాల ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు అనేక విధాలుగా లబ్ధి పొందారని ఆయన అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలు తీరుస్తూ చేనేత కార్మికుల కష్టాలు గుర్తిస్తూ వైసిపి ప్రభుత్వం ప్రత్యేకంగా చేనేత కార్మికులకు ప్యాకేజీ ఏర్పాటు చేసి మంచి గుర్తింపు తెచ్చుకున్నదని విజయభాస్కర్ అన్నారు .ఈ కార్యక్రమంలో ఏడి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ పిఎస్ గిరీష్ ఆదేశాల మేరకు చేనేత కార్మిక కావాల్సిన పనిముట్లు తదితర వస్తువులు ఎప్పటికప్పుడు పెండింగ్లో లేకుండా పరిష్కరిస్తున్నట్లు శ్రీనివాసులు రెడ్డి తెలిపారు .ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి జెడ్పీటీసీ రెడ్డయ్యా, రాష్ట తొగటవీర క్షత్రియ సేవ సంగం ప్రధాన కార్యదర్శి బామిషెట్టి కృష్ణమూర్తి, మదనపల్లి కౌన్సిలర్స్ మందపల్లి వెంకటరమణ ఎస్ వి రమణ,శివయ్య, శీలం రమేష్,జిల్లా బిసి సేల్ అధ్యక్షుడు మోడెమ్ నాగభూషణం,ప్రధాన కార్యదర్శి సంజీవ,చేనేత నాయకులు నాగరాజ,గుండ్లపల్లి వెంకటేష్, చిటేం రామచంద్ర,మాజీ సర్పంచ్ హరినాథ్,మందపల్లి వెంకటరమణ, పులాశెట్టి ఓబులేసుబినాగరాజ,జగదీష్,అనుంపల్లి రామచంద్ర,దప్పేపల్లి శీనువాసులు మోడెమ్ నాగరాజ,పురం శ్రీరాములు,జొక సురేంద్ర,మోడెమ్ రమేష్,కదిరి హరిప్రసాద్,భువనేశ్వర్, శివభాస్కర్,పలువురు పాల్గొన్నారు. చేనేత కార్మిక సంఘాల నాయకులు కార్యకర్తలు దాదాపు 200 మంది పాల్గొన్నారు.

ఇష్టారాజ్యంగా ఇంటింటికీ బియ్యం.- పట్టించుకోని సిఎస్డిటి ప్రజాప్రతినిధులు



విశాలాంధ్ర-పీలేరు: పీలేరులో ఇంటింటికి రేషన్ బియ్యం పంపిణీ ఇష్టారాజ్యంగా మారింది. పట్టించుకోవాల్సిన సిఎస్డిటి నారాయణరెడ్డి పట్టించుకోక పోగా తనకు పీలేరు మండలం లో పనిచేయడం ఇష్టం లేదని చెప్పటం విడ్డురంగా ఉంది. దీంతో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో ఇంటింటికి రేషన్ బియ్యం పంపిణీ నీరుగారుతోంది. దీనికి ఉదాహరణగా సోమవారం మధ్యాహ్నం కడప మార్గంలో రేషన్ కార్డు దారులు బియ్యం వాహనం వద్ద వేచివున్నా సంబంధిత ఎండియు పత్తాలేకుండా పోవడంతో మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. బినామీ వ్యక్తులకు బియ్యం బండి అప్పగించి ఎండియు పత్తాలేకుండా పోయినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. పట్టించుకోవాల్సిన సిఎస్డిటి నారాయణరెడ్డి గానీ, ప్రజా ప్రతినిధులు గానీ పట్టించుకోలేదని పలువురు పెదవి విరుస్తున్నారు.

సంతృప్తికరంగా అర్జీల పరిష్కారం ఉండాలి: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:ప్రజల్లో సంతృప్తిస్థాయి పెంచే విధంగా స్పందన జగనన్నకు చెబుదాం అర్జీల పరిష్కారం ఉండాలని కలెక్టర్ గిరీషా పిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అన్నమయ్య జిల్లా కేంద్రం, రాయచోటి కలెక్టరేట్లోని స్పందన హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్, జేసి ఫర్మన్ అహ్మద్ ఖాన్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి జయరాజ్, డిఆర్ డిఏ పిడి సత్యనారాయణలు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన జగనన్నకు చెబుతాం అర్జీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని సూచించారు.ఎలాంటి సమస్యకైనా నిర్దేశిత గడువులోగా పరిష్కారం ఉండాలన్నారు. స్పందనలో అందిన అర్జీలను నిర్ణీత సమయంలో పరిష్కరించదానికే అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పూర్తిగా పరిశీలించి పారదర్శకంగా విచారణచేసి అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. ఏ అర్జీకూడా రీఓపెనింగ్‌కు ఆస్కారం లేకుండా పరిష్కరింప బద్దాలన్నారు. వైయస్సార్ అచీవ్మెంట్ అవార్డు లిస్టు ఈనెల 17లోగా పంపాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

కూరగాయల సాగులో యాజమాన్య పద్ధతులు.. సమగ్ర సస్యరక్షణ చర్యలపై శిక్షణ

విశాలాంధ్ర-రామాపురం: మండలంలోని నల్లగుట్టపల్లి గ్రామాలలో సోమవారం ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో కూరగాయల సాగు పాటించవలసిన యాజమాన్య పద్ధతులు. సమగ్ర సస్యరక్షణ చర్లపై ఉద్యానవన శాఖ అధికారినీ నాగమణి రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూరగాయల సాగులో విత్తన శుద్ధి, ఎరువుల యాజమాన్యం, సూక్ష్మ దాతు లోపాలు నివారణ, నీటి యాజమాన్యం, పంటను ఆశించే చీడపీడలు, తెగుళ్ల నివారణ మరియు పూత పిందె దశలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి రైతులకు వివరించారు. టమోటా పంట పై సూది పురుగు(రైతుల వాడుక భాషలో ఊజీ ఈగ) ఆశించడం వలన దిగుబడి మరియు నాణ్యత తగ్గే అవకాశం ఉందనీ అన్నారు. రైతులు దీని నివారణకు పురుగు సోకని నాణ్యమైన నారును మొక్కలను చూసి తెచ్చుకుని నాటుకోవాలన్నారు.లోతు దిక్కులు చేసుకున్నట్లయితే పొలంలోని పూప దశలు ఎండిపోయి చనిపోతాయనీ. మొక్కలు నాటిన 20 రోజులు తర్వాత ఎకరాకు 10 చొప్పున నీటి ఎరలు లేదా ఫెరమని ఎర్రలు లేదా దీపపు ఎరలు ఉంచాలన్నారు .వాటికి మగరెక్కల పురుగులు ఆకర్షించబడి నీటిలో పడి చనిపోతాయనీ అన్నారు. ఎకరాకు 25 నుండి 40 చొప్పున పసుపు,నీలం రంగుల జిగురు అట్టలను ఏర్పాటు చేసుకుంటే రసం పీల్చే పురుగులతో పాటుగా సూది పురుగులు చిగురాకుకి అంటుకుంటాయనీ సూది పురుగు నివారణకు మొదటిగా వేప నూనెను ఐదు మిల్లీలీటర్లు ఒక లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేయాలని రైతులకు సూచించారు. ఉధృతి ఎక్కువగా ఉన్నట్లయితే కోరాజన్ 0.3ఎంఎల్, లేదా స్పైనో సైడ్ 0.3ఎంఎల్ లేదా యమామెక్టిన్ బెంజోయేట్ 0.5 ఎంఎల్ లేదా ఫ్లూ బెండమైడ్ 0.25 ఎంఎల్ లేదా ఇండాక్సికార్బ్ 0.5 ఎంఎల్ లీటర్ నీటికి కలుపుకొని ఈ మందులను మార్చి మార్చి పిచికారి చేసుకోవాలి అని వివరించారు.

సీఎం ప్రోద్బలంతోనే టిడిపి నాయకులపై అక్రమ కేసులు

మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

విశాలాంధ్ర- మదనపల్లి రూరల్: చంద్రబాబు పర్యటన సందర్భంగా అంగళ్లలో వైసిపి మూకల దాడిలో గాయపడిన వారిని టిడిపి నేతలు మదనపల్లె జిల్లా ఆసుపత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా గాయపడిన వారి నుండి సంఘటన ఎలా జరిగిందో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి రాజంపేట శ్రీనివాసులు రెడ్డి, మాజీ తుడ చైర్మన్ నరసింహులు , చంద్రగిరి అసెంబ్లీ అభ్యర్థి పులివర్తి నాని, తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ,ఆరా తీశారు. పరామర్శించి ధైర్యం చెప్పారు. పార్టీ మీ వెంటా వుంటుందనే భరోసా ఇచ్చారు. అనంతరం వారు జిల్లా ఆసుపత్రి ఆవరణలో మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పులివెందుల పర్యటన విజయవంతం కావడం జీర్ణించుకోలేని సిఎం జగన్మోహన్ రెడ్డి కుట్రపన్ని మంత్రి పెద్దిరెడ్డి ద్వారా దాడులు చేయించడం జరిగిందని ఆరోపించారు. దాడులకు ఉతం ఇచ్చింది చిత్తూరు జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి, మదనపల్లె డియస్పీ కేశప్ప అన్నారు. నల్ల జెండాల పట్టుకుని వున్న వారిని ఎందుకు అదుపులోకి తీసుకోలేదని ప్రశ్నించారు. టిడిపి నాయకులు, కార్యకర్తలపై దాడులు చేస్తున్న సమయంలో పోలీసులు చోద్యం చూశారని కోర్టులో ప్రయివేటు కేసులు వేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా, అనంతపురం టిడిపి ఇన్‌ఛార్జ్ వైకుంఠం ప్రభాకర్ చౌదరి, పూతలపట్టు టిడిపి అభ్యర్థి మురళీ మోహన్ పాల్గొన్నారు., యల గిరి దొరసామి నాయుడు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ సాధకుడు మందకృష్ణ మాదిగ

- అన్నమయ్య జిల్లా ఇన్‌చార్జి కేఎస్ రాజు మాదిగ

విశాలాంధ్ర-పీలేరు: ఆరోగ్యశ్రీ పథకం సాధకుడు అమలకు రూపకర్త మందకృష్ణ మాదిగ, మాదిగ జాతి యావత్ ఫలితమేనని అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ కేఎస్ రాజు మాదిగ అన్నారు. ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా మందకృష్ణ మాది ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకుంటున్నారు. అందులో భాగంగానే పీలేరు నియోజకవర్గ పీలేరులో పీలేరు ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు ఇన్చార్జి గండికోట వెంకటేష్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వాసుపత్రికి నేబిలైజరును విస్తరణ అందజేశారు . సోమవారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో ఈ నెబులైజర్ మిషన్ అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ కే యస్ రాజు మాదిగ చేతులమీదుగా గవర్నమెంట్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ కు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కేఎస్ రాజు మాదిగ మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ స్ఫూర్తిదాత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గుండె జబ్బు పిల్లలపై రాష్ట్రవ్యాప్తంగా అనేక ఉద్యమాలు చేసి హైదరాబాదులో పెద్ద ఉద్యమం నడపడంతోనే అప్పటి కాంగ్రెస్ గవర్నమెంట్ ముఖ్య మంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఈ ఉద్యమాన్ని గుర్తించి పేద పిల్లల గుండె జబ్బులు ఆపరేషన్ కొరకే కాకుండా అనేక రకాల జబ్బులతో బాధపడుతున్న పేదలందరికీ వైద్యం అందించాలని సదుద్దేశంతో రాజీవ్ ఆరోగ్యశ్రీ అనే పథకం తెచ్చి అసెంబ్లీ సాక్షిగా అసెంబ్లీలో తీర్మానించడం జరిగిందని గుర్తు చేశారు దేశంలో ఏ రాష్ట్రంలో లేని ఈ ఆరోగ్య శ్రీ పథకం మన ఆంధ్రప్రదేశ్లో ఉందంటే అది కేవలం ఒక మందకృష్ణ మాదిగ, యావత్ మాదిగ ఉద్యమ నాయకుల ఉద్యమ ఫలితమేనని మందకృష్ణ మాదిగ గారు కేవలం ఎమ్మార్పీఎస్ ఉద్యమమే కాకుండా సబ్బండు జాతి వర్గాలకు ఏ సమస్య ఉన్న ముందుంటారనటానికి ఇదో నిదర్శనం అన్నారు ఇదే కాకుండా వృద్ధులకు వితంతువులకు ప్రత్యేక ప్రతిభా పంతులు నేడు ప్రభుత్వాలు పోటీపడి పింఛన్లు ఇస్తున్నారంటే అది ఒక మందకృష్ణ మాదిగ ఉద్యమంతోనే పోటీపడి పెంచుతున్నారని తెలిపారు ఇదే స్ఫూర్తితో రాష్ట్ర వ్యాప్తంగా మనందరం ఏకతాటిపై నిలిచి ఉద్యమాలను బలోపేతం చేసి అన్ని వర్గాలను ఏకం చేసి రాజ్యాధికారం వైపు పై పయనించే మన మందకృష్ణ మాదిగ కు అండగా నిలుద్దాం అన్నారు. సూపర్డెంట్ డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉద్యమ నాయకులు ఆసుపత్రిలో ఉన్న పేద రోగులను దృష్టిలో ఉంచుకొని ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం చాలా సంతోషదాయకమని పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే అన్ని వర్గాల పేద ప్రజలకు ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించడం లక్ష్యంగా మేము పనిచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివయ్య, హెడ్ నర్స్ రాజ్యలక్ష్మి, ఆరోగ్యశ్రీ సిబ్బంది ఉమామహేశ్వరి, లక్ష్మీదేవి, ఈశ్వరయ్య, మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణి కుమార్, పీలేరు నియోజకవర్గం ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు ఇంచార్జ్ గండికోట వెంకటేష్, పీలేరు నియోజకవర్గం ఎం ఆర్ పి ఎస్ ఇంచార్జ్ ఎర్రయ్య, సీనియర్ నాయకులు ముల్లంగి గురవయ్య, వంగళ్ల శ్రీనివాసులు, బేతపూరి వెంకటరమణ,గండికోట ఉస్సేనయ్య, పీలేరు నియోజకవర్గ యువసేన అధ్యక్షులు విశ్వనాథ, ఎం ఇ ఎఫ్ నాయకులు వీరాంజనేయులు, మహేష్ , రమణ, గండికోట రెడ్డి కుమార్, యశస్విని,బేతపూరి వెంకటరమణ ప్రణీత్ తిమ్మాపురం సంధిపాకల మురళి పాల్గొన్నారు.

పూర్తి వ్యాధి నిరోధకతే ప్రభుత్వ లక్ష్యం: డాక్టర్ రమేష్ రెడ్డి



విశాలాంధ్ర-పీలేరు: ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్ర ధనుస్సు 5 వ దశ, నిర్దేశించిన యాక్షన్ ప్లాన్ (ప్రణాళిక) ప్రకారాం జయప్రదం చేయాలని డాక్టర్ రమేష్ రెడ్డి తెలిపారు.నేటి నుండి ఆరు దినాలపాటు నిర్వహించాల్సిన ఈ కార్యక్రమాన్ని డాక్టర్ రమేష్ రెడ్డి జాండ్ల మరియు మొరవ వడ్డిపల్లి గ్రామాన్ని పర్యవేక్షించి,సిబ్బందికి సూచనలో భాగంగా అన్నిరకాల వ్యాక్సిన్లు సెషన్ సైట్ లో అందుబాటులో ఉంచుకోవాలి. కార్యక్రమం బ్యానర్ మరియు పోస్టర్స్ డిస్ప్లే చేయాలని, డ్రోపౌట్స్, లెఫ్టౌట్స్ , డ్యూ లిస్ట్ ఉన్న పిల్లల జాబితా సిద్ధంగా ఉంచుకోవాలని, హబ్ కట్టర్,కిట్,రెడ్ , బ్లాక్ కలర్ బ్యాగ్స్, దూది ఉండలు,సిరెంజిస్ మొదలైనవి పరిశీలించి, వ్యాక్సిన్స్ కోల్డ్ చైన్ శీతలీకరణ నాణ్యతను తనిఖీ చేశారు. ఎప్పటికప్పుడు డేటా ను యువిన్ పోర్టల్ లో అప్డేట్ చేయడం తప్పనిసరి అని డాక్టర్ రమేష్ రెడ్డి సూచనలిచ్చారు.ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, ఏఎన్ఎంలు ఫామున్నీసా, రేణుక ,సి హెచ్ ఓ, ఎంఎల్ హెచ్ ఓ ,లావణ్య ,రాజేశ్వరి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పంటల నమోదు ప్రక్రియ పకడ్బందీగా ఉండాలి: ఎవో

విశాలాంధ్ర-గాలివీడు:పంటల నమోదు ప్రక్రియ పకడ్బందీగా వుండాలని మండల వ్యవసాయ అధికారి మురళీ ధర్ పేర్కొన్నారు.సోమవారం మండలంలోని కొర్లకుంట రైతుభరోసా కేంద్రంలో అగ్రికల్చర్ అసిస్టెంట్లకు పంట కోత ప్రయోగాలపై మండలస్థాయి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత పంటల బీమా పథకం అమలుకు,రైతులకు బీమా పరిహారం చెల్లించడానికి పంటకోత ప్రయోగం కీలకమని అన్నారు.కనుక పంటకోత ప్రయోగాలను ప్రతీ ఒక్కరు సక్రమంగా నిర్వహించాలని,అలాగే ఖచ్చితమైన సమాచారం సేకరించాలని సూచించారు. ఈకార్యక్రమంలో స్టాటిస్టికల్ అధికారి బాలరాజు,తదితరులు పాల్గొన్నారు.

ఆశాలకు గౌరవ వేతనం రూ.15వేలకు పెంచాలి
ప్రభుత్వ సెలవులు, సంక్షేమ పథకాలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలి



విశాలాంధ్ర-రాయచోటిటౌన్:ఆశా వర్కర్ గౌరవవేతనం రూ.15 వేలకు పెంచాలని ప్రభుత్వ సెలవులు, మెటర్నిటీ లీవులు అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ఇంఛార్జి గంగాధర్ ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ధనలక్ష్మి రాజమ్మ డిమాండ్ చేశారు. ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు సోమవారం జిల్లా కలెక్టరేటు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక సంవత్సరాలు గర్భవతులకు బాలింతలకు పసిపిల్లలకు వైద్య సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కనీస వేతనం 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిత్యావసర వస్తువులు కూరగాయల ధరలు 300 రెట్లు పెరిగాయని. ప్రభుత్వం చెల్లిస్తున్న 10 వేలు వేతనంలో నెలకు రూ. 3 వేలు డ్యూటీ సమయంలో ఖర్చు చేయాల్సి వస్తుంది. టిఏ, డిఎలు చెల్లించటం లేదు. కోవిడ్ డ్యూటీలు ప్రారంభం నాటి నుండి 24 గంటలు డ్యూటీ చేయాల్సి వస్తుందని తెలిపారు టైమింగ్స్, సెలవులు లేవు. వర్క్ టెన్షన్లో అనారోగ్యంపాలై ఆశాలు చనిపోతున్నారని తెలిపారు. చనిపోయిన వారికి ఎటువంటి ఎక్స్ గ్రేషియో చెల్లించడం లేదు, ఆశాలకు సంబంధం: లేని టెక్నికల్ వర్క్, వ్యాక్సిన్ క్యారీలు మోయించడం మానుకోవాలని కోరారు, ఎన్ సిడిసి సర్వేలు లాంటి పనులు చేయిస్తున్నారని. ఆశాలకు సంబంధం లేని పనులు చేయించడంతో పనిభారం పెరిగిందని ఆరోపించారు. ఆన్లైన్ పనివలన సొంత డబ్బులు ఖర్చు చేయాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం నాసిరకమయిన సెల్ఫోన్స్ సప్లై చేయటంతో మొబైల్స్ ,సర్వర్ పనిచేయలేదు ఆశాలు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మెడికల్ ఆఫీసర్లు ఆశాలు ధర్నాలకు పోకూడదని లీవులు లేవని ఆశాలను అధికారులు బెదిరించడం మానుకోవాలని ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దిగాళ్ళ శ్రీనివాసులు హితవు పలికారు.ఆశాల సమస్యలు పరిష్కరించకపోతే దశల వారీగా ఉద్యమాలకు ఆశాలు సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేణు గోపాల్ రెడ్డి రాయచోటి పట్టణ కార్యదర్శి పుల్లయ్య, ఏఐటీయూసీ నాయకులు సికిందర్, ఆశా కార్యకర్తలు శోభ భాగ్యలక్ష్మి, ధనలక్ష్మి,చిన్నమ్మ, కల్పన, కుమారి,కమల, ప్రసన్న, సులోచన, సరస్వతి, లక్ష్మి ప్రసన్న సులోచన తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయండి

- ఏపీ డియస్సి కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ యర్రపురెడ్డి విశ్వనాధరెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:వైసీపీ ఎన్నికల మేనిఫెస్టో 2019 హామీ మేరకు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసే నాటికి ఉన్న అర్హులైన కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని ఆంధ్రప్రదేశ్ డియస్సి కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ యర్రపురెడ్డి విశ్వనాధరెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన ముఖ్యమంత్రికి లేఖ రాశారు. ఇదే విషయాన్ని ఆదివారం పత్రికల వారికి తెలియజేస్తూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయడానికి విధించిన గడువు 2014 జూన్ 2వ తేదీని సడలించే ఆలోచనలో వున్న ప్రభుత్వం, పునరాలోచన చేసే సందర్భంలో ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన 2019 మే 30 వ తేదీని గడువుగా విధించే ఆలోచన చేయాలని అయన అభ్యర్ధించారు. దశాబ్దాలుగా రెగ్యులర్ కోసం ఎదురు చూస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులర్ ప్రక్రియకు ఏ ప్రభుత్వం చేయని సత్కార్యానికి శ్రీకారం చుట్టిన మహోన్నత ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డి చరిత్రలో నిలిచి వుంటారని యర్రపురెడ్డి విశ్వనాధరెడ్డి కొనియాడారు. ఎన్నికల మ్యానిఫెస్టోని పవిత్ర గ్రంథాలైన భగవద్గీత, బైబిల్, ఖురాన్ గా భావించి ఇచ్చిన మాట మేరకు అన్ని హామీలు నెరవేరుస్తూ నూతన పరిపాలనా విధానానికి శ్రీకారం చుట్టి సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి ఆ వ్యవస్థలో లక్షా 35 వేల మంది ఉద్యోగులను నియమించి, వారిని కేవలం రెండేళ్ళలోనే రెగ్యులర్ చేసి భారతదేశ చరిత్రలోనే సరికొత్త రికార్డును సృష్టించిన గొప్ప నేత జగన్ మోహన్ రెడ్డి అన్నారు. అదే విధంగా ఎన్నో ఏళ్లుగా రెగ్యులర్ కోసం ఎదురుచూస్తున్న కేవలం కొన్ని వేల మందిని రెగ్యులర్ చేయడం మాట తప్పని మడమ తిప్పని ముఖ్యమంత్రి జగనన్నకు మాత్రమే సాధ్యమన్నారు.

కోవిడ్ సేవల్లో తరించి తనువులు చాలించిన వైద్య ఆరోగ్యశాఖ కాంట్రాక్టు ఉద్యోగులు

అన్ని ప్రభుత్వ శాఖల్లోనూ వైద్య ఆరోగ్యశాఖలోని కాంట్రాక్టు ఉద్యోగుల పరిస్థితి అత్యంత దయనీయమై నదని ఏపి డియస్సి కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ యర్రపురెడ్డి విశ్వనాధరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కోవిడ్ కష్ట కాలంలో ప్రజల ప్రాణాలను కాపాడేందుకు వైద్య ఆరోగ్యశాఖలోని కాంట్రాక్టు ఉద్యోగులు తమ ప్రాణాలనే పణంగా పెట్టి ఎందరో ఉద్యోగులు తనువులు చాలించారన్నారు. విధి నిర్వాహణే ప్రధాన ధ్యేయంగా కష్టించి అశువులు బాసిన ఉద్యోగుల శాఖగా వైద్య ఆరోగ్యశాఖలోని కాంట్రాక్టు ఉద్యోగుల విషయంలో ప్రత్యేక మినహాయింపు ఇచ్చి అర్హులైన వారిని అందరినీ రెగ్యులర్ చేయాలని విశ్వనాధరెడ్డి ముఖ్యమంత్రిని కోరారు.

స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరిపే మౌన దీక్షకు సంఘీబావం: కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులర్ విషయంలో ప్రభుత్వం దయచూపి కటాఫ్ డేట్ మార్పు కోరుతూ స్వాతంత్ర్య దినోత్సవం రోజున అహింసా నేత మహాత్మ గాంధీ విగ్రహం చెంత శాంతియుత మౌన దీక్ష చేస్తానని ప్రకటించిన కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగుల సంఘం నాయకుడు జి.వి.వి.ప్రసాద్ దీక్షకు మద్దతును, సంఘీభావాన్ని ప్రకటించారు. తాము అభిమానించే నాయకుడు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డెయని, అందుకే ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సుముహూర్తమే ప్రామాణికంగా 2019 మే నాటికి పనిచేస్తున్న అర్హులైన కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేసి ఆదుకోవాలని కోరారు. అర్హులైన వారిని వీలైనంత ఎక్కువ మందిని రెగ్యులర్ చేసి తీరుతానన్న, ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మహోన్నత నేతగా అందరి గుండెల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి చిరస్థాయిగా నిలిచి పోతారని విశ్వనాథరెడ్డి పేర్కొన్నారు.

చేనేత నేతన్నను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి: బీజేపీ

విశాలాంధ్ర -రాజంపేట: చేనేత నేతన్నను ప్రభుత్వం ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు గుంట రమేష్ నాయుడు అన్నారు. సోమవారం జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా బోయినపల్లిలోని మగ్గం నేస్తున్న చేనేత కార్మికులను కలిసి కష్టసుఖాలు తెలుసుకొని ప్రభుత్వం నుండి వారికి అందుతున్న సహాయము ఇతర విషయాల గురించి వారితో చర్చించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళికి కట్టుకోవడానికి అందమైన గుడ్డని ఇచ్చి తన వంటిమీద గుడ్డని నేయించుకోలేని వాడే నేతన్న అన్నారు. తన నరాలను దారాలుగా మర్చి రాత్రనకా, పగలనకా మనకోసం అందమైన వస్త్రాన్ని అందిస్తారన్నారు.చేతినిండా పనిలేక, పనికి తగిన వేతనం లేక, బ్రతుకు బరువై, ఆకలితో అర్ధాంతరంగా జీవితాలు చాలిస్తున్నారన్నారు. నేతన్నల కష్టాలు తీర్చి అంతరించిపోతున్న చేనేతకళను కాపాడుకోవడం మనందరి బాధ్యత అన్నారు రాష్ట్ర ప్రభుత్వం వారికి అన్ని విధాల ఆదుకోవాలని మగ్గంలో నేసేవారికి అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని అలాగే ప్రజలు కూడా చేనేత వస్త్రాల కొనుగోలు చేసి వారిని ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మీ పాపయ్య చేనేత కార్మికులు నరసయ్య కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

గణిత అధ్యాపకునికి పీ హెచ్ డీ ప్రదానం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగర శివారులోని కె ఎస్ ఆర్ ఎం ఇంజనీరింగ్ కళాశాలలో హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ (గణిత) విభాగంలో సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్న వై. సతీష్ కుమార్ రెడ్డికి రాయలసీమ విశ్వవిద్యాలయం (కర్నూలు) వారు పీహెచ్‌డీ డిగ్రీని ప్రధానం చేశారని కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి గారు తెలిపారు. ఈ సందర్భంగాప్రిన్సిపాల్ డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి మాట్లాడుతూ వై. సతీష్ కుమార్ రెడ్డి కే ఎస్ ఆర్ ఎం ఇంజనీరింగ్ కళాశాలలో రిటైర్ అయిన విశ్రాంతి ఆచార్యులుగా పనిచేస్తున్న డాక్టర్ బి. రామ్ భూపాల్ రెడ్డి పర్యవేక్షణలో అంశంపై పరిశోధన చేయడం వలన రాయల సీమ విశ్వవిద్యాలయం,(కర్నూలు) పీ హెచ్ డీ పట్టాను ప్రధానం చేశారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పలు సెమినార్స్, వర్క్ షాప్స్, కాన్ఫరెన్స్‌లలో పరిశోధన పత్రాలను సమర్పించారు. ఈ పి హెచ్ డీ డిగ్రీ పట్టాను పొందడం పట్ల కళాశాల కరస్పాండెంట్, సెక్రటేటరి శ్రీమతి కందుల రాజేశ్వరమ్మ , మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని), ప్రధానా ఆచార్యులు డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పి ప్రేమ్ కుమార్, హ్యూమానిటీస్ సైన్సెస్ విభాగాధిపతులు డాక్టర్ ఐ. శ్రీవాణి , సహచర కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పీహెచ్ డీ పొందిన వారిని అభినందించారు.

మణిపూర్ ఘటనపై కలెక్టర్‌కి వినతి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మణిపూర్ ఘటన మహిళల దాడులు అరాచకంపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి దేశ ప్రధానమంత్రి బాధ్యత వహించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాల మహానాడు రాయలసీమ అధ్యక్షులు ఇల్లూరి సురేష్ ఆధ్వర్యంలో కడప నగరం అంబేద్కర్ సర్కిల్ నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం మాట్లాడుతూ మణిపూర్ లో మహిళలపై జరిగిన ఘటన దేశమంతట కుదిపేసిందని నాగజాతి వారిపై జరిగిన అనేక భయంకర సంఘటనలు చంపడం నివాస స్థలం లేకుండా చేయడం స్త్రీలను నగ్నంగా ఊరేగించడం సామూహిక అత్యాచారాలు చేయడం వీటిపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి దేశ ప్రధాని బాధ్యత వహించాలని బాధితులకు న్యాయం జరిగేంత వరకు దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మహిళ అధ్యక్షురాలు శిరీష, నగర అధ్యక్షులు సంజీవయ్య పాస్టర్ ప్రసాద్ రావు, రాష్ట్ర నాయకులు బాదుల్లా మానవ హక్కుల కమిటీ మహిళా అధ్యక్షురాలు విమల, అడ్వకేట్ ఓబులేసు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఆర్టిఐ చైర్మన్ లక్ష్మయ్య, మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్, దండు సంపత్, రీడ్మర్ చర్చ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉప ఎన్నికలకు కార్యకర్తలను సన్నద్ధం చేసిన వైస్ ఎంపిపి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలంలో 19 నుండి జరిగే ఉప ఎన్నికలకు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో డైనమిక్ లీడర్ వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి కార్యకర్తలను వ్యూహాత్మకంగా సన్నద్ధం చేసి దిశానిర్దేశం చేశారు.ఎన్నికల నిబంధనలకు లోబడి విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు.వైసిపి అభ్యర్థుల విజయానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకాలే నిదర్శనం అన్నారు.ప్రతి పక్షాల ఎత్తుగడలకు పై ఎత్తులు వేస్తూ ముందుకు పోవాలన్నారు.ఉప ఎన్నికలు జరిగే వార్డులలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ సమీక్ష లో జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, బొజ్జావారిపల్లి సర్పంచ్ మావిళ్ల సుబ్బయ్య,కంచర్ల రమణారెడ్డి, పెద్దిరెడ్డి శ్రీనివాసరెడ్డి,బత్తల సుబ్రమణ్యం,ప్రతాప్ రెడ్డి,డివి రమణ,వెంకటయ్య, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బిజెపి ధర్నాను విజయవంతం చేయండి

- పులి రెడ్డి సరేంద్ర కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-పీలేరు : బిజెపి కేంద్ర ప్రభుత్వం పంచాయతీలకు అందించే సర్పంచ్ నిధులను పక్క దోవ పట్టించడం, ఇతర పథకాలకు నిధులను మళ్లించడం, సర్పంచుల వ్యవస్థను నిర్వీర్యం చేయడంపై నిరసన తెలియజేయడానికి ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆగస్టు 10వ తేదీన రాజంపేట పార్లమెంటులో జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టర్ ఆఫీస్ దగ్గర జరగబోయే ధర్నా కార్యక్రమానికి, బిజెపి కార్యకర్తలు, నాయకులు,బిజెపి పార్టీ అభిమానులు,ప్రజలు అందరూ రావలసిందిగా కోరుతున్నాం. ఈ సందర్భంగా పీలేరు నియోజకవర్గం నందు సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి నరేంద్ర కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశ అభివృద్ధిలో గ్రామీణ ప్రాంతాలు పట్టుకొమ్మలను వ్యాపారించి సర్పంచుల ద్వారా గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయాలనేటువంటి తెలుగుదేశంతో వేల కోట్ల రూపాయలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మంజూరు చేయడం జరిగిందని అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారి ఆశయాలు ఆశలు తప్ప ప్రజల అభిప్రాయాలు ప్రజల బాగోగులతో సంబంధం లేకుండా కేంద్రం ఇచ్చినటువంటి నిధులను సైతం వారికి నచ్చిన విధంగా దారిమళ్లిస్తూ గ్రామీణ ప్రాంతాల్లోని సర్పంచుల వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసేటువంటి ప్రయత్నం చేయడం జరుగుతుందని దాని వలన అట్టడుగు స్థానాలు ఉన్నటువంటి గ్రామ ప్రజలు పల్లెల జీవనాన్ని వదులుకొని అనేక ఒడిదురుకుల మధ్య వలస వెళ్లిపోవడం తధ్యమని ఈ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం వినాడి గ్రామీణ ప్రాంతాల్లోని గ్రామపంచాయతీ వ్యవస్థలకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సంఘం నిధులు ఏ ప్రాతిపదికన కేటాయించిందో అదే ప్రాతిపదికన ప్రతి గ్రామంలోని పంచాయతీలకు వెంటనే కేటాయించి గ్రామాలను అభివృద్ధి పరచాలని లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల పక్షాన మరిన్ని ఉద్యమాలు ఉధృతం చేయడం జరుగుతుందని హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు అసెంబ్లీ తాతయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటరమణ , పీలేరు మండలాధ్యక్షులు మహదేవ నాయుడు , కె.వి.పల్లి మండల అధ్యక్షుడు గుండ్లూరు రామానుజులు, మైనారిటీ మోర్చా నాయకులు ఏం ఖాన్ మహిళా మార్చా నాయకురాలు సుధారాణి పలువురు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పోగును వస్త్రంగా మలిచి.. మానవాళికి నాగరికతను నేర్పిన ఘనత చేనేతలది..

- పద్మశాలీ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మాసా కోదండరామ్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా రాష్ట్ర టీడీపీ ఆదేశానుసారం కడప జిల్లా ఒంటిమిట్ట, సిద్దవటం మండలంలోని కొత్త మాధవరం పరిధిలో టీడీపీ పద్మశాలీ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మాసా కోదండ రామ్ ఆధ్వర్యంలో వృద్ధ నేతన్నలను శాలువలతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా టీడీపీ పద్మశాలీ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మాసా కోదండ రామ్, రాజంపేట, కడప పార్లమెంట్ కన్వీనర్లు ఆలూరు వెంకట సుబ్బయ్య, పాలా సుబ్బారాయుడు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో గత తెలుగుదేశం పాలనలో నేతన్నలకిచ్చే త్రిఫ్టును 8 నుండి 16శాతానికి పెంచాం. నూలుపై సబ్సిడీని 10 నుండి 40శాతానికి పెంచిన ఘనత చంద్రబాబు నాయుడుదే అని అన్నారు. చేనేత సహకార సంఘాలకు పావలా వడ్డీ రుణాల రాయితీ అమలు చేశాం. పనులు లేని వర్షాకాలానికి భృతి అందించాం. 50 ఏళ్లకే పింఛన్ ఇచ్చాం. ఆదరణతో పనిముట్లు అందజేసి అండగా నిలిచాం. తెలుగుదేశం హయాంలో నాటి పరిస్థితుల్ని, వైసీపీ ప్రభుత్వంలో నేతన్నల నేటి దుస్థితిని తలచుకుంటే మనసు కలచివేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్లో చేనేత కార్మికులకు ఏడాదికి రూ.50వేలకు పైగా వచ్చే రాయితీలను వైసీపీ ప్రభుత్వం రద్దుచేసి రూ.24 వేలతో సర్దుకోమంటూ తీరని ద్రోహం చేస్తోంది. నేతన్నల అభివృద్ధిని, అభ్యున్నతిని ఈ ప్రభుత్వం ప్రశ్నార్థకం చేస్తోంది. నాడు చేనేతలకు స్వర్ణయుగంగా ఉన్న పథకాలను రద్దుచేసి చీకట్లలోకి నెట్టేశారని వైసీపీ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మునుపటి పథకాలన్నింటిని పునరుద్ధరిస్తామని అన్నారు. తెలుగుదేశం హయాంలో అందించిన ప్రోత్సాహకాలు, రాయితీలు నేతన్నలకు ఇవ్వాలని వైసీపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోసంగి అయ్యవారయ్య, కాట్టబత్తిన వెంకటసుబ్బయ్య, అవ్వారు సుబ్బయ్య, సోమ వేంకట సుబ్బారాయుడు తదితరులు శాలువలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ పద్మశాలీ సాధికార సమితి కడప పార్లమెంట్ సభ్యుడు నందం శివ, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నామాల వెంకటసుబ్బయ్య, టీడీపీ నాయకులు మామిళ్ల శ్రీహరి, ఆలూరు ప్రసాద్ మరియు పెద్ద ఎత్తున నేతన్నలు పాల్గొన్నారు.

వస్త్రమే అస్త్రంగా చేనేతల ఉద్యమం 7న ఢిల్లీ చేనేత డిక్లరేషన్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : గత సంవత్సరన్నర కాలంగా అఖిల భారత పద్మశాలి సంఘం చేనేత విభాగం ఆధ్వర్యంలో చేనేతపై విధించిన జీఎస్టీ పన్నును తొలగించాలని దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమం జరుగుతోంది. దీనికి కొనసాగింపుగా ఆగస్టు 7 జాతీయ చేనేత దినోత్సవం ఈ రోజున ఉదయం 8 గంటలకి ఎర్రకోట నుండి రాజ్ ఘాట్ /గాంధీ ఘాట్ వరకు హ్యాండ్లూమ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. జాతీయ చేనేత దినోత్సవ రూపకర్త అఖిల భారత పద్మశాలి సంఘం చేనేత విభాగం అధ్యక్షులు యర్రమాద వెంకన్న నేత పద్మశాలి జాతీయ నాయకులు కందకట్ల స్వామి యువజన విభాగం అధ్యక్షుడు ప్రతమేష కొతే, ప్రధాన కార్యదర్శి యువజన విభాగం గునిశెట్టి సాయికుమార్, కడప జిల్లా అధ్యక్షులు చెన్న వెంకట కృష్ణ, నాయకులు మెరువ మూర్తి వారితో పాటు పెద్ద ఎత్తున రాష్ట్ర నలుమూల నుండి ఢిల్లీలో పాల్గొని జయప్రదం చేయడం జరిగింది.